www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
శనివారం 10 మే 2025
సంపుటి :06 సంచిక : 339 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు ఒక నెల జీతం ప్రకటించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్



2 లో..

## సర్వే విభాగం మరింత బలోపేతం

- త్వరలో అందుబాటులోకి 5వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లు
- సర్వేయర్ల శిక్షణకు ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు మే 09:
తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి, రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ను మరింత బలోపేతం చేస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ



2 లో..

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

- త్రివిధ దళాలతో ప్రధాని భేటీ
- గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా
- రక్షణ చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ

న్యూఢిల్లీ,మే9( వెలుతురు):
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు.



అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో

2 లో..

## పాక్ తో పోరాటంలో జవాన్ మురళి నాయక్ మృతి పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి

- మురళీ నాయక్ తండ్రితో మాట్లాడి ఆయనకు ధైర్యం చెప్పిన సంజయ్
- వారి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది: సంజయ్



హైదరాబాద్ వెలుతురు మే 09:
పాక్ కాల్పుల్లో ఏపీకి చెందిన జవాన్ మురళి నాయక్ మృతి చెందటం పట్ల కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళి నాయక్ వీరమరణాన్ని యావత్ భారతదేశం గుర్తుంచుకుంటుందని సంజయ్ అన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేదని, అది చరిత్రలో నిలిచిపోతుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. మురళి నాయక్ తండ్రి శ్రీరామ్ నాయక్ తో బండి సంజయ్ కుమార్ ఫోన్ లో మాట్లాడి ఆయనకు ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆయన చెప్పారు.

## యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటీ సిఎంలు
- కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన

న్యూఢిల్లీ/అమరావతి, మే9( వెలుతురు):



భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది.

2 లో..

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన



హైదరాబాద్,మే9( వెలుతురు):
పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి

2 లో..

## పోలీస్ అధికారులు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి

- జిల్లా కేంద్రాల్లోనూ ర్యాలీలు నిర్వహించాలి
- ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించి మాక్ డ్రిల్ చేపట్టాలి
- ఇతర రాష్ట్రాల్లోని ప్రజల కోసం తెలంగాణ భవన్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- లెవెల్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ వెలుతురు మే 09:
హై లెవెల్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ?యుద్ధ వాతావరణం సందర్భంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీస్ అధికారులు సమగ్రమైన యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన హై లెవెల్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ తోపాటు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సీఎంఓ స్పెషల్ సిఎస్ జయేష్ రంజన్,డిజిపి జితేందర్, డిజీ ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, సైబరాబాద్ సీపీ అవినాష్

2 లో..

## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం



హైదరాబాద్, మే9(వెలుతురు):
పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా

3 లో..

## సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు

- ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారాలు
- రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ




2 లో..

న్యూఢిల్లీ,మే9( వెలుతురు):
పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది.

## మురళీ నాయక్ కుటుంబానికి బాబుపరామర్శ

- దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- తల్లిదండ్రులకు పవన్ కళ్యాణ్ పరామర్శ



2 లో..



## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం,మే9( వెలుతురు):
ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా

2 లో..

## ఆర్మీ హెడ్ క్వార్టర్స్.. విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాక్‌కు కోలుకోలేని నష్టాం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు



న్యూఢిల్లీ,మే9( వెలుతురు):
భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి

2 లో..

## పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

- పేదవారు పైకి వచ్చేవరకు పోరాడుతా
- అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
- పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
- హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు

అనంతపురం,మే9( వెలుతురు):
పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో

2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## సర్వే విభాగం మరింత బలోపేతం

మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 402 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఒకవైపు లైసెన్స్ సర్వేయర్లను తీసుకోవడం, మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీ చేయడం ఇంకొవైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రతి మండలం, పట్టణంలో భూ విస్తరణ, భూ లావాదేవీలను బట్టి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5వేల మంది లైసెన్స్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని వెల్లడించారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గలిగిన అభ్యర్థులనుండి ఈ నెల 17 వ తేది వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి, కనీసం 60% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుంచి డ్రాఫ్ట్స్ మన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ ఫీజు ఓసీ అభ్యర్థులకు రూ.10వేలు, బీసీ అభ్యర్థులకు రూ.5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2500 చెల్లించవలసి ఉంటుందన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని దినాలలో తెలంగాణ అకాడమీ (ల్యాండ్ ఇన్ఫర్మేషన్ , మేనేజ్మెంట్) ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను పకడ్బంధీగా నిర్వహించి వీలైనంత త్వరగా లైసెన్స్ సర్వేయర్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, కమిషనర్ ఆఫ్ సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సిసిఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ ఎం. మకరందు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏ–కై–క సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఏపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

# సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు

సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో –టె–రిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు– ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టె–రిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. –టె–రిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ఠ పురస్కారాలను అందుకొన్నారు.

## మురళీ నాయక్ కుటుంబానికి బాబుపరామర్శ

**అమరావతి,మే9( వెలుతురు):**

భారత్ – పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు–ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు

మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి.

తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు– తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు– ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు.

ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు–బడి ఉండాలని సూచనలు చేసింది.

# పోలీస్ అధికారులు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి

మహంతి, రాచకొండ సిపి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో జాతీయవాదాన్ని పెంపొందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో అన్ని వర్గాల ప్రజలతో సంఘీభావ ర్యాలీని నిర్వహించాలని అందుకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించు కోవాలని సిఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో నిన్న నిర్వహించిన సంఘీభావ ర్యాలీ సమాజానికి మంచి సంకేతాన్ని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు. సున్నితమైన అంశాల గురించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి కట్టడి చేయాలి. తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. 24 గంటల ముందే ప్రజలను అప్రమత్తం చేసి మాక్ డ్రిల్ ట్రయల్ నిర్వహించాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అత్యవసర విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులను రద్దుచేసి వారి హెడ్ క్వార్టర్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి, వార్తా ప్రచారాల్లో తగు జాగ్రత్తల కోసం మీడియా అధిపతులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. యుద్ధ వాతావరణం సందర్భంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీస్ అధికారులు సమగ్రంగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు హైదరాబాదులో సైరన్ అలర్ట్ ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన పరికరాలు ఎక్కడున్నా కొనుగోలు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు దేశ రక్షణలో కీలక పాత్ర వహిస్తున్న రక్షణ శాఖకు సంబంధించిన పరికరాల తయారీకి సంబంధించిన పరిశ్రమల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని మాక్ డ్రిల్ లో వీళ్ళందర్నీ కూడా భాగస్వాములు చేశామని తెలిపారు. ఆస్పత్రి భవనాల స్లాబు పైన ఎరుపు రంగుతో ప్లస్ గుర్తును ఏర్పాటు చేసుకోవాలని అన్ని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అత్యవసర నిధులు సమకూర్చుకోవడం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జనాలను అప్రమత్తం చేయడం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్టు సిఎస్ రామకృష్ణ రావు వివరించారు. ?రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని, రైల్వే స్టేషన్స్ బస్టాండ్లు వద్ద భద్రత పెంచినట్లు చెప్పారు. హైదరాబాదులో ఉన్న డిఆర్డిఏ, డి ఆర్ డి ఓ, ఎన్ ఎఫ్ సి తదితర జాతీయ స్థాయి పరిశ్రమల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 24/7 పెట్రోలింగ్ నిర్వహిస్తూ సీసీటీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ?సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు ప్రచారం కాకుండా సైబర్ టీంలను ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు తప్పుడు వార్తలను కట్టడి చేయడం తో పాటు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు డిజిపి వివరించారు. ?కేవైసీ లేకుండా సిమ్ కార్డులు జారీ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నమని. సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను పెంచామని వివరించారు ?రాష్ట్రంలో ఉత్పన్నమయ్యే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేసుకున్నాము అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై రాష్ట్ర వ్యాప్తంగా నిఘా పెంచామని డిజిపి తెలిపారు. ?ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేసి పర్యవేక్షణ చేయడానికి హైదరాబాద్ కేంద్రంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాము, గతంలో కేసులు నమోదయి జైలు జీవితం అనుభవించి విడుదలైన వారి కదలికల పట్ల నిఘా పెంచామని వారి ప్రతి కదలికను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ?ఉక్రెయిన్ దేశంలో యుద్ధం నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి ప్రత్యేకంగా యాప్ రూపొందించారని, అలాంటి యాప్ రాష్ట్రంలో తీసుకురావడం కోసం ఆలోచన చేస్తున్నట్లు సమావేశంలో డిజిపి వివరించారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

పోటీ– చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ–ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ–సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ–లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు–న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు–కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ–చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## ఆర్మీ హెడ్ క్వార్టర్స్.. విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు. భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ–లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యోమికా సింగ్ తెలిపారు. ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్–పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ– జరిగింది. చొరబాటు– ఘటనలు చోటు–చేసుకుంటు–న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు–పెట్టినట్లు– ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

## నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు ఒక నెల జీతం ప్రకటించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు మే 09:**

ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం నిజంగా ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. దేశ రక్షణ కోసం మన జవాన్లు నిరంతరం శ్రమిస్తున్నారు, వారి సేవలకు మనం ఎంతో కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారి బాటలోనే నడుచుకుంటూ, నేను కూడా నా నెల జీతాన్ని దేశ రక్షణలో ఉన్న జవాన్ల కోసం అంకితం చేస్తున్నాను. ఇది నా కర్తవ్యంగా భావిస్తున్నాను. మనం అందరం ఒక్కటై దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను

# పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు. పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె–క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం.

ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు–బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ  కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.



ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి ఎలాంటి ఆటంకము కలగకుండా మరియు భారత దేశము క్షేమంగా ఉండాలని కోరుకుంటు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు శ్రీ గణేష్ దేవస్థానం రుద్రారం లో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించటం  జరిగినది.

ఆపరేషన్ సింధూర్ లో ధైర్యముగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీయుత కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ గారి ఆదేశాల ప్రకారం  శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం, గూడెం గుట్ట, మంచిర్యాల జిల్లా నందు ప్రత్యేక పూజలు నిర్వహించ డమైనది.




మన భారత సైన్యం శ్రేయస్సు కోరి,  భారత ఆర్మీ, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ సైనికుల క్షేమం కోరుతూ  దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఆపరేషన్ సింధూర్ లో భాగంగా ఖమ్మం పట్టణం లోని స్వయంభూ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామీ దేవస్థానం గుట్టపై  ఆలయ అర్చకబృందం. మరియు కార్యనిర్వహణాధికారి కే. జగన్మోహన్ రావు మరియు సిబ్బంది పాల్గొని విశేష పూజలు నిర్వహించటం జరిగినది.

# పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

- మాది సహాయక పాత్ర మాత్రమే
- ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు బంగా

**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ రోజు ఉత్తర్‌ప్రదేశ్‌తో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్  అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు- వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు- దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు-చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు
- టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ

**హైదరాబాద్ వెలుతురు మే 09:**
జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో  సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు  గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల



స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు  ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం  ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై  దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా  వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని  రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు  పాల్గొన్నారు.

## యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు

- దౌత్యమార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలి
- ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్

**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
ఏ సమస్యకు యుద్ధం పరిష్కారం కాదని, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎఐఎంపిఎల్‌బి శుక్రవారం పేర్కొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతపై బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదం మరియు అమాయక పౌరుల హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఇస్లామిక్ బోధనలలో, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రంధాలలో, మానవ విలువలలో ఉగ్రవాదానికి స్థానం లేదని పేర్కొంది. ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చలు, ఇతర దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదన్నది కూడా వాస్తవమని పేర్కొంది. దేశం, ప్రజల రక్షణ మరియు వారి రక్షణ కోసం తీసుకునే ప్రతి చర్యకు ఎఐఎంపిఎల్‌బి మద్దతు ఇస్తుందని ప్రకటించింది. క్లిష్టమైన సమయాల్లో ప్రజలు, రాజకీయ పార్టీలు, సాయుధ



దళాలు మరియు ప్రభుత్వం కలిసి రావాలని స్పష్టం చేసినట్లు- బోర్డు పేర్కొంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై ఎఐఎంపిఎల్‌బి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. గురువారం జరిగిన ఆఫీస్ బేరర్ల ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు- తెలిపింది. తమ 'సేవ్ వక్ఫ్ క్యాంపెయిన్'ను యథావిధిగా కొనసాగిస్తామని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బహిరంగ సమావేశాలు , కార్యక్రమాలను మే 16 వరకు వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది.




# సంపాదకీయం..

## యుద్ధానికి కాలుదువ్విన పాక్..
## పీచమణచాల్సిందే !

పాకిస్తాన్ ఉగ్రవాదానికే జై కొట్టింది. పహల్గామ్ దాడికి ప్రతిగా భారత్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడికి దిగింది. వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. కానీ దీనిని తట్టుకోలేకపోయిన పాక్...భారత్‌పై డ్రోన్ దాడులతో యుద్ధానికి కాలుదువ్వింది.మొత్తంగా ఇప్పుడు భారత్, పాక్‌ల మధ్య యుద్ధం అనివార్యం అయ్యింది. ఉగ్రవాదులను అంతమొందిస్తామని, వారికి అండగా ఉండబోమని ప్రపంచానికి చెప్పాల్సిన పాకిస్థాన్ భారత్‌తో యుద్ధానికి సిద్ధమయ్యింది. ఈయుద్ధం ఇక ఇదే చివరిది కావాలి. పాక్ ప్రపంచపటంలో ఉంటుందా లేదా తేల్చాలి. గతానుభవాల దృష్ట్యా భారత్ గట్టి గుణపాఠం చెప్పాలి. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తే తట్టుకోలేక పోయిన పాక్ భారత పౌరులు లక్ష్యంగా దాడులకు దిగింది. మన రక్షణ దళాలు అత్యంత సమర్థంగా వాటిని తిప్పికొట్టడమే గాకుండా కరాచీకి చెందిన నావల్ బేస్‌పై దాడులు చేసింది. అలాగే లాహోర్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసింది. మొత్తంగా ఇది పరిమిత యుద్ధంగా గాకుండా పూర్తిస్థాయి యుద్ధంగా మార్చేలా పాక్ తనకుతాను రంగంలోకి దిగింది. ఓ రకగా భారత్ ఈ అవకాశాన్ని వినియోగించు కుని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాలి. అప్పుడే దానికి బుద్ధి వస్తుంది. ఉగ్రవాద చర్యలకు భవిష్యత్‌లో పాక్ అండగా నివకుండా ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలి. ఎంత వారించినా.. వద్దన్నా.. కయ్యానికి కాలు దువ్వినటువంటి పాకిస్తాన్ కు ఇప్పుడు చుక్కలు కనబడుతున్నాయి. యుద్ధమంటే ఆషామాషీ కాదని గతంలో అనుభవాలు ఉన్నా...మళ్లీ కాలు దువ్వింది. దీంతో భారత్ దాడులకు పాక్ కకావికలమవుతోంది. భారత్ ప్రతిదాడులతో పాకిస్తాన్ అల్లకల్లోలం గా మారింది. భారత్ దాడులతో పొరుగుదేశం పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రధాని సహా కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. బారత్ మెరుపుదాడులతో పాకిస్తాన్ ఆర్మీ క్యాంపుల్లో భయం నెలకొంది. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు మద్దతు కరువైంది. వద్దని ఎంత వారించినా పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వింది. భారత్ సైన్యం దాడులతో పాకిస్తాన్ ఖంగుతింటోంది. ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి పాకిస్తాన్‌లో కనిపిస్తోంది. సరిహద్దుల వద్ద ఉల్లంఘనలకు పాల్పడుతూ గురువారం రాత్రి పాక్ జరిపిన దాడులకు భారత సైన్యం గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలపై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో పెద్దఎత్తున దాడి చేసింది. ఆ దాడుల్ని సమర్థంగా అడ్డుకున్నామని భారత రక్షణ శాఖ ప్రకటించింది. ప్రతిగా లాహోర్ సహా పాక్ చెందిన 9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థాలపై భారత్ సైన్యం భీకర దాడులు చేసింది. దాంతో మరింత రెచ్చిపోయిన పాక్ డ్రోన్లు, రాకెట్లతో సరిహద్దుల్లో దాడులకు పాల్పడింది. అయితే భారత్ సైన్యం వాటిని గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసింది. అలాంటి అధునాతనమైన సిస్టమ్ భారత్‌కు అందుబాటులో ఉంది. కాగా పహల్గాం దుర్ఘటన అనంతరం భారత సరిహద్దులో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు బలోచిస్థాన్‌లో మరో ఎదురుదెబ్బ తగిలింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఏకంగా పాక్ సైన్యంపై విరుచుకుపడింది. బీఎల్‌ఏకు చెందిన 'డెత్ స్క్వాడ్' కలత్ జిల్లాలోని మంగోచెర్ నగరాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రభుత్వ కార్యాల యాలు, భవనాలను కూడా తన కంట్రోల్‌లో ఉంచుకుంది. బలోచ్ తిరుగుబాటుదార్లు ఆర్మీ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ తన సైన్యాన్ని భారత్ సరిహద్దుకు తరలిస్తున్న తరుణంలో బలూచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్న పాకిస్థాన్ తమ దేశంలో టెర్రరిస్టులు లేరని ఇంతకాలంగా బుకాయిస్తోంది. ఈ నేపథ్యంలో యూకేలోని ఇండియా హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి ప్రపంచ దేశాల ముందు కీలక ఆధారాలు తీసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని టెర్రరిస్టు క్యాంపుల మీద భారత్ జరిపిన దాడుల్లో జైషే ఉగ్రవాది అబ్దుల్ రౌఫ్ అజహర్ చనిపోయాడు. దీంతో అతడితో పాటు- ఇతర టెర్రరిస్టుల అంత్యక్రియలకు అక్కడి ఆర్మీ, సర్కారు అధికారులు హాజరై, నివాళులు అర్పిస్తున్న ఫొటోలను యూకే మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఇందులో టెర్రరిస్టుల శవపేటికపై పాక్ జెండాలు కప్పి ఉన్నాయి. దీని ద్వారా ఉగ్రదాదుల వెనుక ఎవరు ఉన్నారు, వాళ్లకు ఇన్నాళ్లూ అండగా ఉంటోంది ఎవరనేది ప్రపంచానికి స్పష్టం చేశారు. టెర్రరిస్టుల వెనుక పాకిస్థాన్ ఉందనే దానికి ఇంతకుమించి మరో ఆధారం మరోటి ఉండదు. దీంతో ప్రపంచం ముందు అడ్డంగా బుక్కయింది.. ఇప్పుడు పాక్ మోహం ఎక్కడ పెట్టుకుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను సయితం విరాళా అడుక్కునే పరిస్థితికి పాకిస్తాన్ దిగజారింది. అప్పుల కోసం అంతర్జాతీయ సంస్థలను అర్థిస్తోంది. ఇటు ప్రపంచ బ్యాంకుకు ట్యాగ్ చేయాలంటూ పాక్ పౌరులకు ప్రభుత్వం విజ్ఞప్తులు చేసే పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందడం పక్కన పెట్టి ఉగ్రమూకలను పెంచి పోషించిన పాకిస్థాన్ ఎంతసేపు భారత్ మీద విషం చిమ్ముదామనే ప్రయత్నిస్తూ వస్తోంది. గతంలో జరిగిన అనేక యుద్ధాల్లో దెబ్బతిన్నా బుద్ధి తెచ్చుకోలేదు. ఏళ్లుగా టెర్రరిజాన్ని పెంచి పోషిస్తూ భారత్ మీదకు వదులుతోంది. అదే ఉగ్రవాదులు ఇటీవల పహల్గాంలో టూరిస్టులను బలిగొన్నారు. దీంతో సహించలేకపోయిన భారత సర్కారు.. ఉగ్రవాదులతో పాటు పాక్‌పై అప్రకటిత యుద్ధం ప్రకటించింది. టెర్రరిస్టులతో పాటు వాళ్లకు అండగా ఉన్న దాయాదిపై ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. దీనిని సమర్థించాల్సిన పాక్ తన ఉగ్రవాదాన్ని బయట పెట్టుకుని యుద్ధంలోకి దిగింది. ఈ దెబ్బతో ఇక పాక్‌కు బుద్ధి రావాలి. దానిని నడుం విరిగేలా చేయాలి. మరోమారు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేయాలి. ఈ యుద్ధంతో భారత్ ఇదే విషయం తేల్చితే మనకు భవిష్యత్‌లో మరిన్ని ఉగ్రదాడులకు జరక్కుండా చూసుకోవాలి.

# ఎపి మద్యం కుంభకోసం కేసు

- హైదరాబాద్‌లో సిట్ దాడులు
- నిందితుల ఇల్లు సోదా..నోటీసులు




**హైదరాబాద్,మే9( వెలుతురు):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. ఒకేసారి హైదరాబాద్‌లో మెరుపు దాడులు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లో ఈ కేసు నిందితులైన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప నివాసాలు, కార్యాలయాల కు వెళ్లిన సిట్ అధికారులు అక్కడ నోటీసులు జారీ చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణ కోసం విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపుల రూపంలో రూ.3,200 కోట్లు- చేతులు మారినట్లు- సిట్ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డితో పాటు- మరికొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగానూ సిట్ సమాచారం సేకరించింది. పాలసీ రూపకల్పన, ఏ స్థాయిలో ఏ అధికారిని నియమించాలనే విషయంలో ధనుంజయరెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ చెబుతోంది. మద్యం పాలసీ రూపకల్పన, సరఫరాదారుల నుంచి ముడుపుల వసూళ్లు, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో వీరి పాత్ర ఉందని భావిస్తోంది. పర్సంటేజ్‌ల గురించి చర్చించేందుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి మద్యం కంపెనీ యజమానులతో హైదరాబాద్, తాడేపల్లిలో పలుమార్లు సమావేశం అయ్యారని, వసూలు చేసిన సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. ఆ సొమ్ము అంతిమంగా ఎవరి ఖాతాకు చేరిందనే విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. బాలాజీ గోవిందప్ప అందుబాటులో లేకపోవడంతో ఆయన సతీమణికి సిట్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీ-సుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు దాడులు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం వెలుగుచూసింది. కూటమి ప్రభుత్వం ఈ స్కాంలో ఉన్న వ్యక్తులపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ కేసును సిట్‌కు అప్పగించింది. సిట్ అధికారులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు- మరికొంతమందిని అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు జరుపుతున్నారు. మే 11వ తేదీ తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.

# శాంతిని కోరుకోవడమంటే హానిని అంగీకరించినట్లా

### పాక్‌తో ఉద్రిక్తతల వేళ నటి రష్మిక పోస్ట్



**హైదరాబాద్,మే9( వెలుతురు):** శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటు-న్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

# యుద్ధవార్తల కవరేజ్‌లో జాగ్రత్తలు

### సంయయమనంతో నడుచుకోవాలన్న రక్షణశాఖ

**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):** దేశ భద్రతకు సంబంధించిన యుద్ధవార్త సేకరణలో జాగ్ర్తగా ఉండాలని జర్నలిస్టులకు రక్షణశాఖ హెచ్చరించింది. అడుగడుగునా ప్రమాదం పొంచివున్న సమయంలో జాగరూకత తో విధులునిర్వహించాలని సూచించింది. ఆపరేషన్ వార్తలు, దళాల కదలికల కవరేజీల విషయంలో మీడియా కొంత సంయమనం పాటించాలని రక్షణశాఖ ఓ ప్రకటనలో సూచించింది. 'భద్రతా దళాల ఆపరేషన్ల ఫలితాలను ప్రభావితం చేసే సమాచారాన్ని వెల్లడిస్తే.. వారి ప్రాణాలకు ముప్పు కూడా రావచ్చు. గతంలో కూడా కార్గిల్ యుద్ధం, 26/11 దాడులు, కాందహార్ హైజాక్ ఘటనలు అత్యుత్సాహపు రిపోర్టింగ్‌కు నిదర్శనగా నిలిచాయి. కేబుల్ టెలివిజన్ చట్టం ప్రకారం.. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల సమయంలో కేవలం అర్హత ఉన్న అధికారి సమయానుసారం బ్రీఫింగ్స్ ఇచ్చేందుకు అర్హులు. ఈ క్రమంలో అందరూ అప్రమత్తంగా వ్యవహరించి.. సున్నితంగా, బాధ్యతాయుతంగా కవర్ చేయాలని పేర్కొంది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఆపరేషన్ సిందూర్ వేళ తప్పుడు వార్తలు ప్రచారంలోకి రాకుండా చర్యలు తీసుకొంటోంది.

పీఐబీ ఫ్యాక్ట్ చెక్‌లు నిర్వహిస్తోంది. ఇంతకుముందు గుజరాత్‌లోని పోర్టు సహా, జలంధర్‌లో డ్రోన్, క్షిపణి దాడుల దృశ్యాలంటూ సోషల్ మీడియాలో పాక్ అనుకూల వ్యక్తులు వీడియోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. వీటిని భారత్ తిప్పికొట్టింది. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి.. అవన్నీ అవాస్తవేమనని తేల్చింది.




# భారత్,పాక్ యుద్ధవేళ

- చొరబాట్లకు యత్నించిన ముష్కరులు
- ఏడుగురిని కాల్చివేసిన భద్రతాబలగాలు



**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):** భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా -టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. న 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.

# ఉగ్రవాదాన్ని సహించేది లేదు

- భారత్, పాక్‌లు సంయమనంతో సాగాలి: చైనా



**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):** భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణపై చైనా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పొరుగు దేశాలైన భారత్-పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని కోరారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అంతర్జాతీయ సహకారం తీసుకోవాలన్నారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

- ఐపిఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన బిసిసిఐ

**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేమో చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.



## శ్రీ నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత.



**కూకట్ పల్లి మే 9 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గణపతి హెూమం, నవగ్రహాల పూజ ధ్వజస్తంభ పూజ నాగలింగేశ్వర స్వామి 54 కలశపూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారితీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం ఏడోవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల...



**కూకట్ పల్లి మే 9 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం ఏడోవ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, కృపాకర్ గౌడ్, యాదగిరి, శంకర్ గౌడ్, మహేష్, ఆదర్శ్, పోశెట్టిగౌడ్, నాగార్జున, దేవేందర్, రామకృష్ణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణ డబుల్ బెడ్ రూమ్‌లకు మోక్షం





**వెలుతురు నారాయణఖేడ్ మే 09 .**
సంగారెడ్డి జిల్లా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మొదలుపెట్టిన డబుల్ బెడ్రూంలో ఇన్ కంప్లీట్ గా ఉండడంతో ప్రస్తుతం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరలో ఇచ్చే ప్రణాళికకు ఎమ్మెల్యే బుధవారం శ్రీకారం చుట్టారు. నారాయణఖేడ్ పట్టణం జూకల్ శివారులో నిర్మించిన 795 డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల నిర్మాణం చివరి దశకు చేరుకున్నప్పటికీ కొన్ని పనులు మిగిలి ఉండడంతో లబ్ధిదారులకు అందరిని ద్రాక్షగా మిగిలింది. కాగా హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ 6 కోట్ల రూపాయలను మరమ్మతులకు 1.6 కోట్లను ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కోసం గతంలోనే విడుదల చేయడంతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి బుధవారం పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్లో వివిధ శాఖల అధికారులతోని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే ప్రక్రియలు పూర్తిచేసి గతంలో అలాట్మెంట్ చేసిన లబ్ధిదారుల లిస్టు ఒకసారి క్రాస్ చెక్ చేసి అనర్హులను తొలగించి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇళ్లను అందించే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆ దిశగా అధికారులందరి భాగస్వామ్యం ఉండాలన్నారు. ఎమ్మెల్యే వెంట రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నాయకుడు

**వెలుతురు నారాయణఖేడ్ మే 09 .**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండల్ ఎస్గి గ్రామంలో పెళ్లి కార్యక్రమంలో మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకాష్ పాటిల్ వివాహ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది వారితో పాటుగా సునీల్, శ్యామ్, భరత్, ప్రసాద్, సంతోష్, బాలాజీ మరియు హనుమంతు స్నేహితులు పాల్గొనడం జరిగింది.



# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మే 09:**
అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్



అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 42.00 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ. 22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ. 1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ. 3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ. 8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## రామన్నపేట మండలంలో తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వహణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 9**
ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో మే 9 న తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వహించడం జరిగింది. రామన్నపేట మండలానికి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. రామన్నపేట కు చెందిన క్రీడాకారులు ఎల్లో బెల్ట్ 3, ఎల్లో వన్ బెల్ట్ 4, రెడ్ బెల్ట్ 1, సాధించారు. బెల్ట్ సాధిచిన క్రీడాకారులకు తైక్వాండో సీనియర్ మాస్టర్ పట్టేడ సుధాకర్ బెల్ట్ లను సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను అందచేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారని, తైక్వాండో శిక్షకుడు పి పణింద్ర కుమార్ తెలిపారు.



## ఆర్థిక సాయం అందేసిన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్



రామన్నపేట వెలుతురు న్యూస్ మే 9 నిరుపేద వివాహ శుభకార్యంలో పాల్గొని ఆర్థిక సహాయం అందజేసిన ఇంద్రపాలనగరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాస్ విక్రమ్ శోభనాదిపురం గ్రామానికి చెందిన ఇప్ప శేఖర్ ఇంద్రపాలనగరం సాత్విక్ బేకరీ కార్మికురాలి శైలజ ల వివాహానికి హాజరై హార్దిక సహాయం అందజేసిన ఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఏసియాన్ గేమ్స్ లో ప్రతిభాచాటిన రమణయ్య...

- లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రోలో మూడు బంగారు పథకాలు సాదించిన రమణయ్య....
- అభినందించిన పలువురు ప్రముఖులు, క్రీడాకారులు...

**వెలుతురు, హైదరాబాద్ 09మే:**
ఇంటర్ నేషనల్ సౌత్ ఏసియాన్ గేమ్స్ ఇండో నేపాల్ లోని...రంగశాల స్టేడియం పోక్రాలో ఈ నెల 4 నుంచి 7 వరకు జరిగిన పోటీల్లో నగరానికి చెందిన అరబిందో జూనియర్ కళాశాలల్లో ఉద్యోగిగా చేస్తున్న ఆర్.రమణయ్య ప్రతిభాచాటారు. ఈ పోటీల్లో నేపాల్, బంగ్లా దేశ్, శ్రీలంక, ఆఫ్ఘని స్తాన్ పలు దేశాలు పాల్గొన్నాయి. ఇండియా నుండి 45 సంవత్సరాల విభాగంలో రమణయ్య లాంగ్ జం ప్, షాట్ పుట్, డిస్కస్ త్రోలో 3బం గారు పథకాలు సాధించి సత్తాచా టారు. గతంలో రాష్ట్ర, జాతీయ ప లు పథకాలు సాధించినట్లు తెలిపా రు. ఇంటర్నేషనల్ స్థాయిలో బంగా రు పథకాలు సాదించాలనే పట్టు దలతో సాధన చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటర్నేషనల్ లో పా ల్గొనే వారికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థి కంగా ఆదుకోని, కనీసం వారికీ వేది కమీద సన్మానించి ప్రోత్సహించాల ని రమణయ్య తెలిపారు. రమణ య్య భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఇంటర్నేషనల్ క్రీడల్లో పాల్గొని బం గారు పథకాలు సాధించాలని పల వురు ప్రముఖులు, క్రీడాకారులు ఆకాంక్షించారు.



## కళ్యాణాలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందక అవస్థలు పడుతున్న నిరుపేదలు

- మాజీ ఎంపిటిసి దేశెట్టి పాటిల్



**జహీరాబాద్ వెలుతురు మే 09:**
2023 అసెంబ్లీ ఎన్నికల్లో కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మ దేశెట్టి పాటిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవగానే పెళ్లిచేసిన ఆడపడుచు కుటుంబ సభ్యులకు నిర్ణిత కలవ్యవదిలో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకంలో భాగంగా తులం బంగారంతో పాటు లక్ష రూపాయల చెక్కును అందిస్తామని హామీ ఇచ్చిన విదంగా అమలు చేసి పేద ప్రజలపై తమ చిత్తశుద్ధిని చాటుకోవలని, పెళ్ళై ఏడాదికిపైగా గడిసి పెళ్లి కోసం తెచ్చిన అప్పుల బాధను కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుతో తిరుద్దామనికున్న చెక్కులు రాకపోవడంతో నిరుపేద లబ్ధిదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, వారి బాధ, ఆవేదనను గుర్తించి నిర్ణిత సమయంలో చెక్కులు పంపిణీ చేయాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఆరునెలలకు ఓసారి కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసేవారని జిల్లా బీఆర్ఎస్ నాయకులు బొమ్మ దేశెట్టి పాటిల్ అన్నారు.

## భవాని మాత సేవాలాల్ పల్లకి సేవలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి విజయ్ మోహన్ రెడ్డి





**జహీరాబాద్ వెలుతురు మే 09:**
భవాని మాత సేవాలాల్ ఆశీస్సులతో అన్ని వర్గల వారు సుఖ సంతోషలతో ఉండాలని, సేవాలాల్ మహరాజ్ దివ్య ఆశీస్సులతో దేశంలో నెలకొన్న పరిస్థితులు శాంతియుతంగా మారాలని మొగుడం పల్లి మండల మాజీ జడ్పిటిసి పట్లోళ్ల విజయ్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు రాత్రి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలంలోని జంగర్ బౌలి తండాలో భవాని మాత సేవాలాల్ మహారాజ్ పల్లకి సేవ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు మొగుడంపల్లి మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల విజయమోహన్ రెడ్డి హాజరై పల్లకి సేవలో భాగంగా తండా వాసులతో కలిసి పల్లకిని మోసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ మోహన్ రెడ్డి కి శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి తండా సర్పంచ్ రామ్ శెట్టి చౌహన్, ఉప సర్పంచ్ సురేష్, కే రూప్ సింగ్ రాథోడ్, బిక్కు రాథోడ్, రూప్ సింగ్ మరియు తాండవాసులు పాల్గొన్నారు.

# భారత్ కు రక్ష సుదర్శన చక్రం. !!!

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 9**

నేడు పాకిస్తాన్ ను మట్టికరిపిస్తున్న భారత త్రివిధ దళాలు! పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన ఆపరేషన్ సింధూరు కు దాదాపుగా ప్రపంచ దేశాలన్నీ సానుకూలంగా స్పందించాయి. కానీ ఏం చేసినా కుక్కతోక వంకర అన్నట్టు పాకిస్తాన్ పద్ధతులు విధానం మార్పులు రావటం లేదు ఎందుకంటే పహల్గాంలో అమాయక భారత పర్యాటక ప్రజల పై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని హత మారిస్తే భారత ప్రభుత్వం ,సైన్యం ఉగ్రవాద క్యాంపు లపై దాడి చేస్తే పాకిస్తాన్ ప్రభుత్వం సైన్య బలగాలు ,వారికి రక్షణగా నిలుస్తూ భారత్ పై ప్రతిఘటిస్తున్నాయి. అంటే ప్రత్యక్షంగా పరోక్షంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న నేది ప్రపంచం ముందు మరో మారు నిర్ధారణ అయింది. సిగ్గు లేకుండా ఉగ్రవాదుల అంతక్రియల్లో సైన్య బలగాలు ప్రభుత్వ పెద్దలు పాల్గొనడం వారి ద్వందనీతికి నిదర్శనం. ఇకపోతే భారత్ ఆపరేషన్స్ సింధూర్ విజయవంతం గా కొనసాగించబడుతుందని ప్రస్ఫుటంగా చెప్పవచ్చు . మన బలగాలు కేవలం టెర్రరిస్ట్ క్యాంపులు, ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేస్తుంటే చేతగాని పాకిస్తాన్ సైన్యం సరిహద్దుల్లో ఉన్నటువంటి భారత పౌరులను కాల్చి చంపడం చాలా బాధాకరం. ముఖ్యంగా పాక్ టార్గెట్ చేసిన నగరాలు అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పటాన్ కోట, అమృత్సర్, కపూర్తల, జలంధర్, లూథియానా, ఆదంపూర్, చండీగఢ్ తో పాటు భారత్ లో అభివృద్ధి చెందిన రాష్ట్రాల రాజధానులు అయినా ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, చెన్నై లాంటి ప్రముఖ నగరాలను దాడులు చేయాలని శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. కానీ భారత కు రక్షణగా నిలిచిన వజ్రాయుధం పురాణాల్లో విష్ణుమూర్తి ఆయుధమైన సుదర్శన చక్రం 360 డిగ్రీల కోణంలో భారత్కు రక్షణగా నిలిచింది అనేది చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ భారత్ సుదర్శన చక్రం పేరు ఎస్ -400 ఎయిర్ డిఫెన్స్ సిస్టం దీన్ని ట్రాకింగ్ రేంజ్ 600 కిలోమీటర్స్. ఈ సిస్టం 400 కిలోమీటర్ల దూరంలో ఉండగానే శత్రుదేశాలకు చెందిన స్టైల్ ఎయిర్ క్రాఫ్ట్ ఫైటర్ జట్లు నాశనం చేయగల అత్యాధునిక క్షిపణి నాశక వ్యవస్థల్లో ఒకటి. 600 కిలోమీటర్ల దూరంలో ఉండగానే శత్రుశ్రేణుల డ్రోన్స్, క్షిపణులు, యుద్ధ విమానాలను గుర్తించి ట్రాకింగ్ చేసే సామర్థ్యం ఎస్- 400 కు కలదు. ఐదు రక్షణ వ్యవస్థను కొనుగోలు చేయడానికి భారత ప్రభుత్వం 2018 లో ఎస్- 400 స్క్వాడ్రాన్యులు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. గత రెండు రోజులుగా ఎస్ సుదర్శన చక్ర భారత్ ఎయిర్ ఫోర్స్ సామర్థ్యంగా పాక్ దాడులను తిప్పికొడుతూ, లక్ష్యాలను ఛేదిస్తుంది. ఆపరేషన్ సింధూర్ కొనసాగింపుగా భారత త్రివిధ దళాలు 31 ప్రాంతాల్లో దాడులతో పాకిస్తాన్లోని లాహోర్సగా 12 నగరాల్లోని గగనతల రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసింది .నగరాలు లాహోా ర్ కరాచీ, సియాల్కోట్ , రావల్ పిండి,చెక్వాల్, బా హాల్పూర్ ,మియాను చోర్, మరియు ప్రధాన నగరమైన ఇస్లామాబాద్ నగరాలపై డ్రోన్స్ మరియు శక్తివంతమైన క్షిపణి లతో ,నిరంతరం దాడులు చేస్తూ ఆపరేషన్ సింధూరిలో భారత్ తన స్పష్టమైన విజయాన్ని ఎగరవేసిందని చెప్పవచ్చు. ఇకపోతే ముఖ్యంగా సరిహద్దుల్లో ఉన్నటువంటి మన భారత పౌరులను కాల్చి చంపుతూ వారి పిరికిపంద చర్యలను కొనసాగిస్తుంది పాకిస్తాన్. మనం పాకిస్తాన్ పౌరులకు గాని ప్రభుత్వాన్ని గాని వ్యతిరేకం కాదని భారత్ స్పష్టం చేస్తూనే ఉగ్రవాద దాడులను ఉగ్రవాదులను సుమారు ఇప్పటివరకు తుద ముట్టిస్తూ ప్రపంచ దేశాలకు కూడా మార్గదర్శకం చేస్తూ వారి సంపూర్ణ మద్దతును కూడగడుతూ ఆక్రమిత కాశ్మీర్ తో పాటు ఉగ్రవాద క్యాంపు లపై దాడులు చేస్తూ భారత సామాన్య పర్యాటకుల రక్తాన్ని చిందించినందుకు ఉగ్రవాదుల రక్తాన్ని సింధూరం వలే రక్తాన్నిఏరులై పారుస్తుందని స్పష్టంగా అర్థమవుతుంది. ఏది ఏమైనప్పటికీ నిరంతరం భారత పౌరులు ఐక్యంగా దేశానికి రక్షణగా నిలుస్తూ శాంతి కాముకులైన భారతీయులు దేశం తెరువు మన పౌరులు తెరువు వస్తే రాజకీయాల కతీతంగా కులమతాలకతీతంగా ఏకతాటిపై వచ్చి దేశాన్ని కాపాడుకుంటారని ప్రపంచం ముందు మరోసారి రుజువు చేయడం జరిగింది. జైహింద్ జై భారత్. ఆపరేషన్ సింధూర్ నిరంతరం కొనసాగించి పాకిస్తాన్ సమస్యను ఉగ్రవాద సమస్యను రూపుమాపాలని అప్పటివరకు భారత ప్రభుత్వానికి త్రివిధ దళాలకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతి భారత పౌరుడు నైతికంగా హార్దికంగా మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ఉంది. ఈ యుద్ధ సమయంలో త్రివిధ దళాలను పనిచేస్తున్నటువంటి సైనికులు అందరికీ సెల్యూట్ తెలియజేస్తూ వారికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వారి కుటుంబ సభ్యులకు భారత ప్రజలందరూ మద్దతు నిలవాలని ఆశిస్తూ.

**విశ్లేషణ:**
**కూనూరు.శ్రీనివాస్ గౌడ్**

# బీసీ రాజకీయ సైద్ధాంతిక పునాదిని నిర్మించి బావ వ్యాప్తి జరిగితేనే రాజ్యాధికారం సాధ్యమవుతుంది

ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ
చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్

**హైదరాబాద్ వెలుతురు మే 09:**



బీసీ రాజకీయాలను చూసి నట్లయితే బీసీ ప్రజలలో కుల వాదం ఉన్నది గాని బీసీ వాదం అగుపడటం లేదు .అందుకే మనం ఓటు బ్యాంక్ శక్తిగా మారలేకపోతున్నాం అని ఒక ప్రకటనలో ఓబిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న బీసీ ఉద్యమాలను చూసినట్లయితే చాలా మంది ముఖ్యమంత్రి ఇంటికి, మంత్రిగారింటికి దారి లాగా మాత్రం స్పష్టంగా కనబడుతున్నాయి. అయితే భారత రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే సోషలిస్ట్ రాజకీయం అనేది జాతీయ బీసీ ఉద్యమాలు నిర్వహించిన కర్పూరి ఠాగూర్, బీపీ మండల్,లల్లు ప్రసాద్ యాదవ్, శరత్ యాదవ్ మనకు రాజ్యాధికారమే అనే మోడల్ చూపించారని గుర్తు చేశారు. అట్లాగే బీసీల కోసం పనిచేసే వ్యక్తులు,సంఘాలు వస్తే ఉన్న సంఘాలు ప్రమాదకర శక్తిగా, నటనతో, ఈర్ష తో, అసూయతో నాలుగు రాళ్లు మీద వేస్తున్నారు. ఇప్పటికైనా రాజ్యాధికార సాధన అనేది నిర్మాణాత్మకమైన బీసీ వాదం క్షేత్రస్థాయిలో తీసుకపోవడం,బీసీ ఐక్య ఉద్యమం ఏకైక పరిష్కారం గుర్తు చేశారు . మన కోసం పనిచేసే వాళ్లు ఎవరు వచ్చినా స్వాగతించాలి, దీర్ఘకాలికంగా కాపాడుకోవాలి అని అన్నారు. అప్పుడు మాత్రమే బీసీ రాజ్యాధికారాన్ని సాధిద్దాం. మన లక్ష్యం ఉన్నతంగా ఉండాలి ఆ లక్ష్యం ఏమిటంటే బీ.సీ సీఎం మరియు బి.సి సర్కార్ సాధించుకుంటే బీసీ ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక, ముఖ చిత్రం మారుతుంది అని అన్నారు. ఇప్పటికే సాంప్రదాయ పార్టీలకు ఉన్న ఓటు బ్యాంకు లో మన బీసీలు మునిగి ఉన్నారు, మన ఓట్ బ్యాంకు గా మార్చుకోవాలి, దానికి చర్చించుకోవాలే, రాజ్యాధికారం గొప్పతనం గుర్తు చేయాలి,ఓటు ఓటు డబ్బులు పడేదాకా అందరం సమిష్టిగా పని చేస్తూ, గతంలో ఏర్పాటు చేసిన వివిధ పార్టీల వైఫల్యాలను అధ్యయనం చేసి సరికొత్త రాజకీయ పార్టీ కి పునాది వేయాలి .

**జై బిసి, జై పూలే,జై అంబేద్కర్**

# మునుగోడు లో రెవెన్యూ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమిని పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు మే 09:**

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కావలసిన స్థలాన్ని ఆర్డీవో, ఇన్చార్జి ఎమ్మార్వో, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థల సేకరణకు సంబంధించి ఇప్పటికే రెవిన్యూ అధికారులతో పలుమార్లు సమీక్ష నిర్వహించిన గౌరవ ఎమ్మెల్యే,, నియోజకవర్గ కేంద్రంలో ఎంత ప్రభుత్వ భూమి ఉందో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను గతంలో కోరారు... గౌరవ ఎమ్మెల్యే సూచన మేరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న సర్వేనెంబర్ 78 లో మర్రివాగును ఆనుకుని ఉన్న పల్లె ప్రకృతి వనం నుండి దుబ్బకాలువ రోడ్డు వరకు వున్న భూమిని పరిశీలించారు... ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి సరిపోయే విధంగా ఇక్కడే భూమి కేటాయించాలని రెవిన్యూ అధికారులకు చెప్పారు... అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమికి







సంబంధించిన సర్వే మ్యాప్ ను పరిశీలించి అందుబాటులోకి తీసుకురావాల్సిన స్థలాలను గుర్తించాలన్నారు...

స్థల పరిశీలన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కావలసిన స్థల సేకరణ పై సమీక్ష చేశారు... 78 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూమి లభ్యతకు సంబంధించి రెవిన్యూ అధికారులు సర్వే మ్యాప్ ప్రజెంటేషన్ చేశారు.. మ్యాప్ ప్రకారం అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని వీలైనంత తొందరగా ఫిక్స్ చేయాలని అధికారులను ఆదేశించారు.. దీనికి సంబంధించి కొన్ని మార్పులను చేర్పులను సూచించారు గౌరవ ఎమ్మెల్యే.... స్థల పరిశీలనలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# ఈత కోసం వెళ్ళినప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**రామన్నపేట ఎస్ ఐ పి మల్లయ్య**



రామన్నపేట వెలుతురు న్యూస్ మే 9 మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకి తెలియజేయునది ఏమనగా, మనకు తెలిసో తెలియకో పిల్లలు ఈత కోసమని వెళ్లి ఈ మధ్యకాలంలో చనిపోయినటువంటి సంఘటనలు చూస్తున్నాం. కాబట్టి మన మండలంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి మన గ్రామాల నుంచి అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మరియు మన పిల్లలను గమనిస్తూ, ఉండాలి. అని కోరుకుంటున్నాను.

# బూరుగు వెంకటేశం కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎస్.కె చాంద్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 9**

నవ తెలంగాణ విలేకరి బూరుగు వెంకటేశం గారి మాతృమూర్తి చనిపోయినందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం వారికి తమ ప్రగాఢ సంతాపం ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె చాంద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కునూరు శ్రీనివాస్, బెదుదలింగ స్వామి, కందుల నరసింహ ఎండీ లతీఫ్ భాయి, పెండం( టైలర్) రవి, మంద్ర రామచంద్రం, నర్రా అండాలు తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదు

*బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్*



**మునుగోడు వెలుతురు మే 09:**

మునుగోడు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు ఏడు నెలల క్రితం ప్రారంభించిన పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదని రోడ్డు విస్తరణం ఎంతో మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు కానీ పనులు మాత్రం జరగడం లేదు వచ్చేది వర్షాకాలం లో పనులు ఏమాత్రం ముందుకు సాగవు అని అన్నారు వెంటనే పన్నులు ప్రారంభించాలని కోరుతున్నాను లేని ఎడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు.

# పాక్‌కు గుణపాఠం.. ప్రతి భారతీయుడి లక్ష్యం

- మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో యోగి



**లక్నో,మే9(ఆర్ఎన్ఎ):** పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పడం ప్రతి భారతీయుడి సంకల్పమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తాజాగా లక్నోలో జరిగిన మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన శత్రుదేశంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ – పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. ఇటీవల దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాల్గొనడం అందరం చూశాం. ఇది వారి సిగ్గులేని చర్యకు నిదర్శనం. దాయాది దేశం (శీషశ) ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించడం మాత్రమే కాదు దాన్ని పెంచి పోషిస్తోంది. ఈ విషయం ప్రపంచం మొత్తం కళ్లారా చూసింది. ఉగ్రవాదంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న పాక్.. ఇప్పుడు దాని ఉనికి కోసం పోరాడుతోంది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణం అందరినీ కదిలించింది. ఆ అనాగరిక చర్యకు పాల్పడిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ వదలకూడదని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు. ఆ ఘటన జరిగిన నాటినుంచి పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడమే ప్రతి భారతీయుడి సంకల్పంగా మారింది. మన సాయుధ దళాలు పాక్‌కు తగిన బుద్ధి చెప్పాయి. ప్రపంచం ముందు పాకిస్థాన్ ఒంటరిగా విలపిస్తోందని యోగి అన్నారు. ఈ పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని సాయుధ దళాలకు మద్దతు ఇవ్వాలని పౌరులను ఆదిత్యనాథ్ కోరారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో భారతీయులంతా బాధ్యతాయుతంగా ఉండాలి. ఇలాంటి సమయంలో వదంతులు వ్యాప్తించే అవకాశాలు ఉన్నాయి. వాటిపై అప్రమత్తంగా ఉంటూ ప్రధాని మోదీనాయకత్వంపై పూర్తి నమ్మకంగా ఉండాలి. ఈ పోరులో భారత్ కచ్చితంగా విజయం సాధిస్తుందని యోగి ఆదిత్యనాథ్ ధీమా వ్యక్తంచేశారు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు పాక్ అతలాకుతలం అవుతోంది. ఆ దేశ ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దారుణంగా తయారైనట్లు– తెలుస్తోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థికసాయం చేయాలని వేడుకుంటోంది. దీనిపై పాక్ పెట్టిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# విశాఖ-అబుదాబి మధ్య విమాన సర్వీస్

- జూన్ 13న ప్రారంభిస్తున్నట్లు రామ్మోహన్ వెల్లడి



**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
ఏపీ ప్రజలకు మరోశుభవార్త అందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అబుదాబి, బెంగళూరు, భువనేశ్వర్ ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. విమానయాన సర్వీసుల విస్తరణతో రాష్ట్రమంతటా కనెక్టివిటీని పెంచేందుకు కొత్త విమానాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం- అబుదాబి మధ్య జూన్ 13 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని మంత్రి వెల్లడించారు. ఈ విమాన సర్వీసులు వారానికి నాలుగు రోజుల పాటు- నడుస్తాయని పేర్కొన్నారు. అలాగే, విశాఖ- భువనేశ్వర్ విమాన సర్వీసు జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు- తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఏపీ, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయని పేర్కొన్నారు. విజయవాడ - బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు జూన్ 2 నుంచి ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలోని ప్రధాన -టె-క్ హబ్‌లలో ఒక-టైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చని తెలిపారు.

# పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

- గురుద్వారాలపై దాడులకు చెక్
- అబద్ధాల ప్రచారంతో ప్రపంచాన్ని నమ్మించే యత్నం
- విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్ష్యంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు- విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హైదరాబాద్,మే9( వెలుతురు):**




భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు- రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులు బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టేలా అడుగులు వేయాలి..

**మేధోమదన సదస్సు ద్వారా మిర్చి టమాట పంటలపై రైతులకు అవగాహన..**
**రైతులు పంటల సాగులో శాస్త్రీయ విధానాన్ని పాటించాలి..**
**ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించాలి..**
**నాణ్యమైన పంటలను పండించినప్పుడే గిట్టుబాటు ధర లభిస్తుంది..**
**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్.**

**విజయవాడ, మే9( వెలుతురు):**
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందేలా బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందని టమాట, మిర్చి పంటల రైతులకు సాగులో శాస్త్రీయ విధానం, ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులను సాధించి ఆర్థిక పురోగతిని సాధించేలా మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణంలోని రైతు శిక్షణ కేంద్రం నందు రాష్ట్రానికి చెందిన మిర్చి, టమాట రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తలు ఎగుమతి దారులతో నిర్వహించిన మేధోమదన సదస్సుకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉద్యాన రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన ఆలోచనల మేరకు టమాట, మిర్చి పంటలను పండించే రైతులకు పంటల దిగుబడి, మార్కెటింగ్, గిట్టుబాటు ధర వంటి విషయాలలో అవగాహన కల్పించేందుకు మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా రైతులు ఎప్పుడు ఒకే రకమైన పంటలను కాకుండా బహుళ పంటలు (మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేపట్టే పంటలపై రైతుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. నాణ్యమైన విత్తనం, మొక్కల ఎంపిక నుండి నాటడం, పోషణ వంటి విషయాలపై శాస్త్రీయ విధానాన్ని పాటించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించినప్పుడే నాణ్యమైన దిగుబడులను పొందగలుగుతారని తద్వారా గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, మార్కెట్ సౌకర్యం వంటి




విషయాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సమయంలో పంటలు చేపడితే మార్కెట్‌లో డిమాండ్ కలిగి గిట్టుబాటు ధర లభిస్తుందనే విషయంలో వ్యవసాయ ఉద్యాన శాస్త్రవేత్తల అందించిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఉదాహరణకు ఇటీవల ఒకానొక సమయంలో టమాట ధర అధికంగా ఉండడంతో పంటకు కాపాలదారుడును ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అదే మరోక సమయంలో పంటకు ధర లేక పంట కోసి రోడ్లపై విడిచే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి వ్యత్యాసం రావడానికి గల కారణాలు రైతులకు తెలిసినప్పుడు గిటుబాటు ధర లభించే సమయానికి పంటలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. సరైన గిట్టుబాటు ధర లభించాలంటే పండించే పంటలో నాణ్యత ప్రమాణాలు ఉండాలన్నారు. మోతాదుకు మించి రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడడం వలన వాటి అవశేషాల కారణంగా పంట త్వరగా పాడైపోవడంతో పాటు ఎగుమతుల సమయంలో ధర తగ్గిపోవడం జరుగుతుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన పంటలు పండించి గిట్టుబాటు ధర పొందడం ఒక్కటే మార్గమన్నారు. రైతులను ఆదుకునేందుకు స్థానికంగానే ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికి రైతులు పంట నష్టపోవడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సరైన సమాచారం పొందాలన్నారు. ఈదురు గాలుల తీవ్రత నుండి పంటను రక్షించుకునేందుకు విండ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యాన, పట్టుపురుగుల పెంపక శాఖ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ టమాట మిర్చి రైతుల తో సదస్సు నిర్వహించడానికి గల ముఖ్య కారణం మిర్చి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేలా అవగాహన కల్పించడమేనన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మన రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు 6 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జపాన్, జర్మనీ, యూరప్ కు చెందిన అనేక మంది శాస్త్రవేత్తలు ప్రకృతి సేద్యాన్ని ప్రసంశిస్తున్నారన్నారు. రైతులు మోనోక్రాప్ వైపు కాకుండా మల్టీక్రాప్ వైపు దృష్టి సారించాలన్నారు. ఒకే పంట కాకుండా రెండు నుంచి మూడు పంటలు పండించడం ద్వారా రైతు లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. డెల్టా ప్రాంత రైతులు అంతర పంటలగా ఆయిల్ ఫామ్, కోకో పంటలను పండిస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు. మేధోమదన సదస్సులో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ రాష్ట్ర సంచాలకులు విజయ సునీత, ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు యం. వెంకటేశ్వర్లు, డా. అశోక్‌కుమార్, హరినాథ్‌రెడ్డి, ఐసిఎఆర్ డైరెక్టర్ యం శేషుమాధవ్, డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డా. వెంకట రమణ, ఐటిసి మేనేజర్ విష్ణువర్ధన్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డా. శీరిష్, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ఉద్యాన అధికారులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన టమటా మిర్చి రైతులు, కొనుగోలు, ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం స్కాం... అందరూ ఇరుక్కున్నట్టేనా

**గుంటూరు, మే 9, ( వెలుతురు)**
ఏపీ మద్యం కుంభకోణంలోకీలక పరిణామం. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తేల్చింది. రూ.3200 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు నిర్ధారించింది. కీలక అరెస్టులను సైతం పూర్తి చేసింది. త్వరలో ఎలక వ్యక్తిని అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. ఇలాంటి సమయంలో ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్ట్ సిద్ధమవుతోంది. ఇప్పటివరకు జరిగిన విచారణలో తేలిన అంశాలు, ఆధారాలు తమకు ఇవ్వాలంటూ సిట్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైన సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా మద్యం కుంభకోణానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు ఈ బృందం చేస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డి అరెస్టు తర్వాత ఈ మొత్తం కుంభకోణం పై ఒక నిర్ధారణకు వచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఈ తరుణంలో ఈడి ఎంట్రీ ఇచ్చింది. మొత్తం వివరాలను తమకు ఇవ్వాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది. సిట్ అధిపతిగా ఉన్న విజయవాడ కమిషనర్ కు లేఖ రాసినట్లు సమాచారం. దీంతో త్వరలో ఈ వివరాలను వీడితో కూడా పంచుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సిద్ధమవుతోంది.

సిట్ నుంచి వివరాలు రాగానే ఈడి ఈ కేసును మనీ లాండరింగ్ చట్టం కింద నమోదు చేసి దర్యాప్తు చేయనుంది.కూటమి( అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం కుంభకోణం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సిఐడి దర్యాప్తు చేసింది. ప్రాథమిక వివరాలను వెల్లడించింది. అయితే సిఐడి దర్యాప్తు ఒక్కటే చాలదని.. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కూడా అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం ప్రాథమిక అంశాలతో పాటు లోతైన విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈడి ఎంట్రీ ఇచ్చింది. నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తో పాటు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు కూడా కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు మహిళా దిలీప్ కూడా అరెస్టు అయ్యారు. వీరితోపాటు మాజీ సీఎం జగన్కు కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ బీ గా పని చేసిన కృష్ణమోహన్ రెడ్డి, మరో నిందితుడు గోవిందప్ప అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో అరెస్టు చేసేందుకు సిట్ గాలిస్తోంది.వాస్తవానికి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలతో వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. కీలక నేత హస్తం ఉందని అనుమానిస్తోంది. పార్లమెంటులో టిడిపి పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ అంశంపైనే మాట్లాడారు. అటు తరువాత కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలిసి కీలక ఆధారాలు చూపించారు. అప్పటినుంచి మద్యం కుంభకోణం వేగవంతం అయ్యింది. సిట్ దూకుడుగా అడుగులు వేస్తోంది. అరెస్టులు సైతం కొనసాగాయి. ఇప్పుడు మనీ లాండరింగ్ కింద ఈడి ఎంటర్ కావడంతో.. కేసు మరింత బిగిసుకునే పరిస్థితి ఉంది.

# ఉభయగోదావరి జిల్లాలే లక్ష్యంగా పావులు




**కాకినాడ, మే 9, ( వెలుతురు)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీనివచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరిజిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలోతప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. 2029లో కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని జగన్మోహన్ రెడ్డి తేల్చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసులకు భయపడితే రాజకీయం చేయలేమని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీని పూర్తిగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలకు ఆదేశించారు. 2027 నుంచి పాదయాత్ర 2.0 ప్రారంభిస్తానని కూడా ప్రకటించారు. పార్లమెంటరీ పరిశీలకులు జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకాల్లో ఆయా జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని కూడా సూచించారు.2019 ఎన్నికలకు ముందు ఉన్న వాతావరణం క్రియేట్ చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఒకవైపు పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చూస్తున్నారు. అదే సమయంలో ప్రజల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను వైయస్సార్ కాంగ్రెస్ వైపు టర్న్ చేయాలని భావిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. క్యాడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై భిన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# పేరంటాలు కోరిక తీర్చిన పవన్

- పార్టీ కార్యాలయంలో కలిసి భోజనం
- చీరతో పాటు లక్ష నగదు బహుకారణ



**అమరావతి,మే9( వెలుతురు):**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ- సీఎంను కలవడమే కాకుండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారితో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.

# ఇండియన్ ఆర్మీకి రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తా

- నటుడు విజయ్ దేవరకొండ ప్రకటన




**హైదరాబాద్,మే9( వెలుతురు):**
శత్రుదేశం పాకిస్థాన్ పై భారత్ సాగిస్తున్న యుద్ధానికి దేశమంతా మద్దతు పలుకుతోంది. ఇలాంటి టైమ్ లో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ఇండియన్ ఆర్మీకి మద్దతు తెలిపాడు. మొదటి నుంచి ఇండియన్ ఆర్మీ మీద ఎప్పటికప్పుడ పోస్టులు పెడుతూ మద్దతు తెలుపుతున్నాడు విజయ్. మొన్న ఆపరేషన్ సింధూర్ పై కూడా ప్రశంసలు కురిపించాడు. కానీ పాక్ చేస్తున్న దొంగ దాడులను మన ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుంటుంది. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీకి సెలబ్రిటీలు, ప్రముఖులు మద్దతు చెబుతున్నారు. తాజాగా రౌడీ స్టార్ ఓ కీలక ప్రకటన చేశాడు. దేశం కోసం త్యాగాలు చేస్తున్న ఇండియన్ ఆర్మీకి తన రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తానని ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ ప్రకటనను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. విజయ్ ప్రస్తుతం కింగడమ్ సినిమా పనుల్లో బిజీగా ఉంటు-న్నాడు. అలాగే విజయ్ సాంకృత్యన్ తో ఓ సినిమా చేస్తున్నాడు.

# శంషాబాద్ విమానాశ్రయానికి బెరింపులు

- తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్,మే9( వెలుతురు):**
శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు- డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పూర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.



# సీనీయర్లు రాజకీయ సన్యాసం

**విశాఖపట్టణం, మే 9 ( వెలుతురు)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని వచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరి జిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలో తప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.

# శ్రీలక్ష్మీకి కలిసి రాని కాలం



**అనంతపురం, మే 9, ( వెలుతురు)**
ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి తో పాటు మరో ఐదుగురికి జైలు శిక్ష పడిన సంగతి తెలిసిందే. అయితే అంతకుముందే సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ఈ కేసు నుంచి బయటపడ్డారు. కానీ ఆమె తాజాగా చిక్కుల్లో పడ్డారు. ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు నుంచి ఆమెకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ కేసు నుంచి గతంలో శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. కానీ హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీం కోర్టు.. ఈ కేసులో తీర్పుతో సంబంధం లేకుండా శ్రీ లక్ష్మి పాత్ర పై విచారణ చేయాలని ఆదేశించింది. మరో నెలలో విచారణ పూర్తి చేయాలని సూచించింది. ఓబులాపురం మైనింగ్ పేరుతో గాలి జనార్ధన్ రెడ్డి దోపిడీకి పాల్పడ్డారన్న ఆరోపణల మేరకు ఈ కేసు విచారణ సాగింది. ఆ సమయంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా శ్రీలక్ష్మి ఉన్నారు. అర్హత లేకపోయినా గాలి జనార్ధన్ రెడ్డికి లీజులు కట్టబెట్టారన్న ఆరోపణలతో.. శ్రీలక్ష్మి పై సిబిఐ కేసులు నమోదు చేసింది.ఓబులాపురం మైనింగ్ కు సంబంధించి శ్రీలక్ష్మి భారీగా అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు ఉన్నాయి. గాలి జనార్ధన్ రెడ్డి నుంచి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు పొందినట్లు కూడా సిబిఐ గుర్తించింది. అయితే ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని మొదట సిబిఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. కానీ సిబిఐ కోర్టు కొట్టి వేసింది. అదే పిటీషన్ ను హైకోర్టులో వేశారు. దీంతో 2022లో ఆమెను కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. దీంతో ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి క్లీన్ చీట్ పొందగలిగారు. దీనిని సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. గత కొద్దిరోజులుగా దీనిపై విచారణ కొనసాగుతోంది.కీలక ఆధారాలు చూపడంతో.. సుప్రీంకోర్టుకసిబిఐ కీలక ఆధారాలు చూపింది. హైకోర్టు తాము చూపించిన ఆధారాలను పరిగణలోకి తీసుకోకుండా డిశ్చార్జ్ చేసినట్లు పిటిషన్ లో పేర్కొంది సిబిఐ. విచారణ జరిపిన సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. మూడు నెలల్లోగా విచారణ చేయాలని సూచించింది. ఆమె నేరప్రమేయంపై సాక్షాలు ఉంటే దోషిగా తేల్చి శిక్ష ఖరారు చేయనున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి సిబిఐ కోర్టు ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. ఆ మరుసటి రోజు శ్రీలక్ష్మి విషయంలో తీర్పు రావడం విశేషం.కర్ణాటక, ఏపీ సరిహద్దుల్లో ఐరన్ ఓర్ ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులు కూడా చెరిపేసారని సిబిఐ కేసులు నమోదు చేసింది. 2009లో సిబిఐ ఈ వ్యవహారంలో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి సీబీఐ జెడి లక్ష్మీనారాయణ గాలి జనార్దన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకెళ్లారు. మూడేళ్లకు పైగా జైల్లో ఉన్న తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా ఆయనతోపాటు మరో ఐదుగురికి శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

# కుంగిపోయిన నేషనల్ హైవే

**కర్నూలు, మే 9, ( వెలుతురు)**
కర్నూలు దగ్గర జాతీయ రహదారిపై ఊహించని ప్రమాదం! భూమి ఒక్కసారిగా కుంగిపోయి భారీ గుంత ఏర్పడటంతో వాహనదారులు ఆందోళన చెందారు. రహదారి పక్కనే ఇలా జరగడంతో పెను ప్రమాదం తప్పింది. అసలేం జరిగింది? సొరంగం తవ్వకాలే కారణమా? అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరమ్మతులు చేస్తున్నారు. ఏపీలోని కర్నూలు దగ్గర నేషనల్ హైవేపై ఉన్నట్టుండి భారీ గుంత ఏర్పడింది. గురువారం సాయంత్రం దూపాడు దగ్గర రింగురోడ్డు వద్ద బెంగళూరు-హైదరాబాద్ నేషనల్ హైవే-44పై భూమి కుంగిపోయింది. ఆరు మీటర్ల వెడల్పు, పదహారు మీటర్ల లోతులో పెద్ద గొయ్యి ఏర్పడింది. హైవే పక్కన రోడ్డు కుంగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు వెంటనే ఆ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సూరత్ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా భూగర్భంలో సొరంగాలు తవ్వుతున్నారు. ఈ క్రమంలో మట్టి క్రమంగా సొరంగంలో పడిపోయి గొయ్యి ఏర్పడిందని చెబుతున్నారు. కాంట్రాక్ట్ సంస్థ ఈ సొరంగ మార్గం నిర్మాణ పనులు చేస్తోంది. ఈ విషయాన్ని అధికారులు గుర్తించారు.హైవేలో గుంత ఏర్పడటంతో.. కొన్ని వాహనాలను మరో దారిలో పంపించారు. అయినా చాలా వాహనాలు రాత్రి ఎనిమిది గంటల వరకు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. రోడ్డు కుంగిన చోట దగ్గరలోనే భారీ బ్రిడ్జి ఉంది.. ఈ రోడ్డు మరింత కుంగితే వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు భయపడ్డారు. వెంటనే స్పందించిన అధికారులు గొయ్యిని పూడ్చే బాధ్యతను ఓ కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించారు. ఈ మార్గంలో శుక్రవారం తెల్లువారుజాము నుంచి రాకపోకలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని పీడీ తరుణ్ తెలిపారు.మరోవైపు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 'నల్లమల ఘాట్‌లో రహదారిని 10 మీటర్లు వెడల్పు చేయాలని.. పిన్నాపురం- సంజీవనగర్ తండాల మధ్య పల్లెకట్ట వద్దనున్న 10వ నంబరు కి.మీ నుంచి ప్రకాశం జిల్లా కొత్తూరు వరకు 38.80 కి.మీలు రహదారి విస్తరణకు ప్రతిపాదించారు. ఇందులో 7 మీటర్ల వెడల్పుతో తారురోడ్డు, ఇరువైపులా 1.5 మీటర్ల చొప్పున ఫుట్‌పాత్ నిర్మాణానికి సర్వే చేపట్టారు' అధికారులు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం రోడ్డు నిర్వహణకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో కూటమి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లాలో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, ప్రధానమైన రోడ్లపై కూడా ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది.



# 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

**హైదరాబాద్హైదరాబాద్,మే9( వెలుతురు):**
తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

# అల్లు అరవింద్ ఉదారత

- రక్షణ దళాలకు విరాళం ఇస్తామని వెల్లడి



**హైదరాబాద్,మే9( వెలుతురు):**
భారత్- పాక్ మధ్య చోటు-చేసుకున్న తాజా పరిణామాలపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. భారత సైన్యానికి తమ మద్దతు ఉంటుందన్న ఆయన.. విరాళం కూడా ప్రకటించారు. తమ బ్యానర్‌లో తెరకెక్కి, శుక్రవారం విడుదలైన 'సింగిల్'సక్సెస్ మీట్‌లో మాట్లాడారు. ఆ సినిమా కలెక్షన్స్‌లో కొంత భాగాన్ని సైనికులకు అందజేస్తామన్నారు. మన సైనికులు దేశం కోసం పోరాడుతుంటే.. సినిమా విషయంలో మేం సెలబ్రేషన్స్ చేసుకోవడం సరికాదు అనిపించింది. సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం. ఈ ఉద్రిక్త పరిస్థితులకు ముందు మేం ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించాం. వాయిదా వేయడం మంచిదా, కాదా? అన్న దానిపై చర్చించాం. సినిమా కోసం వందల మంది పనిచేయడమే కాదు థియేటర్లపై వందల కుటు-ంబాలు ఆధారపడి ఉంటాయి. అందుకే ఎవరూ తప్పుగా అర్థంచేసుకోరనే ధైర్యంతో సినిమాని విడుదల చేశాం' అని అరవింద్ వివరణ ఇచ్చారు. శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ చిత్రమిది.

# ట్రావెల్ ఏజెంట్స్ కీలక నిర్ణయం

- తుర్కియే, జర్ బైజాన్‌లకు టూర్లు రద్దు

**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశం దుందుడుకు చర్యలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. ఈ పరిణామాల నడుమ అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పాక్‌కు మద్దతుగా నిలుస్తున్న తుర్కియే, అజర్‌బైజాన్ వంటి దేశాలకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటన ప్రణాళికల విషయంలో అప్రమత్తతంగా వ్యవహరించాలని తెలిపాయి. తుర్కియే, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్థాన్‌లకు నూతన బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపేయాలని నిర్ణయించినట్లు- పర్యాటక సేవల బ్రాండ్ 'కాక్స్ అండ్ కింగ్స్' వెల్లడించింది. ఈ దేశాలకు అనవసరమైన ప్రయాణాలు మానుకోవాలని భారత ప్రయాణికులకు కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ సూచన చేశారు. పహల్గాం దాడి, తదనంతరం పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈజ్‌మైట్రిప్ తెలిపింది. అత్యవసరమైతేనే తుర్కియే, అజర్‌బైజాన్‌లను సందర్శించాలని సూచించింది. ట్రిప్ ఎ÷-లానింగ్‌కు ముందు ట్రావెల్ అడ్వైజరీలను పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్‌మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ ట్వీట్ చేశారు. తుర్కియే, అజర్‌బైజాన్‌లకు అన్ని ప్రయాణ ప్యాకేజీలను నిలిపివేసినట్లు- ట్రావోమింట్ తెలిపింది. ఈ దేశాలకు ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లపై క్యాన్సలేషన్ ఫీజు వసూలు చేయబోమని వెల్లడించింది. అయితే.. అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ ÷-లఫైట్ బుకింగ్‌లు అందుబాటు-లో ఉంటాయని చెప్పింది. మరోవైపు.. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లు రద్దవుతున్నట్లు- సంబంధిత ప్రతినిధులు తెలిపారు.




# ఇక సీరియస్ యాక్షన్



**విజయవాడ, మే 9, ( వెలుతురు)**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పలు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# జనాలకు దూరంగా మంత్రులు



**నెల్లూరు, మే 9, ( వెలుతురు)**

కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్.అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది.మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

# అయిన వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు

**వరంగల్, మే 9, ( వెలుతురు)**

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గందరగో ళంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లావ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక ఊరు చొప్పున ఎంపిక చేసిన గ్రామాల్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని, మిగిలిన గ్రామాల్లో రోజుకోతీరుగా నిబంధనల పేరుతో లబ్ధిదారుల ఎంపికలను తరచుగా మారుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి ఏడాదికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రకటించారు.ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో 482 గ్రామాలు ఉండగా, 6,35,872 మంది జనాభా ఉన్నారు. జనా భా సంఖ్య కు అనుగుణంగా గ్రామాల వారి గా తొలుత ఇండ్ల కేటాయింపు జరిగింది. ఆ మేరకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలుగా విభజించి, క్షేత్రస్థాయికి వెళ్లి ఇండ్లు లేని లబ్ధిదారుల ఫోటోలను తీశారు.ఈ రకంగా రూపొందించిన జాబితా చాంతాడంతగా పెరిగిపోవ డంతో, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మాత్రమే ఏడాదికి ప్రభుత్వం కేటాయిస్తుండడంతో మొదటి సంవత్సరానికి గాను లబ్ధిదారుల తగ్గించేందుకు వడపోవడానికి నిర్ణయించి, అర్హులైన జాబితాలో ఉన్న లబ్ధిదారులను ఐదు భాగాలుగా చేశారు. ఆ మేర కు మళ్లీ గ్రామాల్లో కేటాయింపు చేసిన ప్రకారం చూస్తే అర్హులైన వారు ఎక్కువగా ఉండడంతో, మళ్లీ వడపోత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారుల్లో ఇండ్ల కేటాయింపు సంఖ్యకు తగ్గ ట్టుగా కుదించేందుకు కొత్త మార్గదర్శకాలను ప్రకటించారు. గతంలో ప్రభుత్వం నుండి ఇండ్లు పొందిన వారిని తొలగించారు. అలాగే ఇప్పటికే అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారిని పక్కన పెట్టారు. ఆ తర్వాత



ట్రాక్టర్, కారు ఉన్న వారిని తొలగించారు. అలాగే కుటుంబంలో ఎవరైనా ప్రభు త్వ ఉద్యోగి ఉంటే వారిని కూడా పక్కకు పెట్టారు.చివరకు ఒక్క కొడుకు ఉండి పక్క గృహం ఉంటే ఇల్లు మంజూరు చేయకూడదని నిర్ణయించారు. ఈ విధంగా వడ పోసి నప్పటికి గ్రామానికి కేటాయించిన ఇండ్ల సంఖ్యకు, మొదటి విడత అర్హులైన వారికి ఇండ్లు కేటాయించే పరిస్థితి కొన్నిచోట్ల లేకపోగా, మరి కొన్ని చోట్ల సంఖ్య ఎక్కువ ఉండి అర్హులైన లబ్ధిదారుల సంఖ్య తక్కువగా ఉండటంతో వచ్చే ఏడాది జాబితాలో ఉన్న వారిని చేర్చుతున్నారు. ఇలా చేర్పులు మార్పులతోనే కాలం వెళ్లదీస్తుండడంతో ఇప్పటికీ అర్హులైన లబ్ధిదారుల ఎంపిక వ్యవహారం ఓ కొలిక్కి రావడం లేదంటున్నారు.దీనితో పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో మినహా ఇతర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు వ్యవహారం రోజుకో తీరుగా మారుతూ గందరగోళంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన వారికి పలు గ్రామాల్లో చోటు దక్కడం లేదని, ఇంకొన్ని చోట్ల అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎంపిక చేస్తున్నారని విమర్శలు వస్తు న్నాయి. అయితే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ ఇవ్వలేదని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.తాతల కాలం నుండి పాతకాలం మట్టి ఇంట్లోనే ఉంటున్న. మట్టి కొంతమేర కూలిపోతే రేకులు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నాం. ఇది తప్ప నాకు ఎక్కడ కూడా సెంటు భూమి లేదు. అయినా నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు. మా ఊర్లో అత్యంత పేదల్లో నేనొక్కడిని. ఫోటో తీసుకుని వెళ్లారు. ఇల్లు గురించి అడిగితే ఎవరు సరిగ్గా సమాధానం చెప్పడం లేదు. దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి పుణ్యం కట్టుకోండి.

# ఎల్ ఆర్ ఎస్ తో 200 కోట్ల పైగా ఆదాయం

**హైదరాబాద్, మే 9, ( వెలుతురు)**

తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్‌ఆర్‌ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.ఎల్‌ఆర్‌ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందిన. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఎల్‌ఆర్‌ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్‌ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత



క్షేత్రస్థాయిలో (ఎల్1 క్లియరెన్సు) పరిశీలిస్తారు.ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్‌ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది హెచ్‌ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్‌ఆర్‌ఎస్ గడువు.. మార్చి 31కే ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్‌ఆర్‌ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్‌ఆర్‌ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్‌ఆర్‌ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్‌ఆర్‌ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ వచ్చింది.

# యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...

**విజయవాడ, మే 9, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన



సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు.మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

## తొమ్మిది నెలల క్రితమే వివాహం.. విషాదంలో శ్రీధర్ కుటుంబం

**కామారెడ్డి, మే 9 వెలుతురు:**

కర్రెగుట్ట తండాలో జరిగి ల్యాండ్ మైన్ పేలుడులో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రౌహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ (26) మృతి చెందాడు. శ్రీధర్ మరణవార్త తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శ్రీధర్ మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలముకున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితమే శ్రీధర్ ఉద్యోగంలో చేరాడు. శ్రీధర్‌కు తొమ్మిది నెలల క్రితమే శ్రీవాణితో వివాహం జరిగింది. ఇంతలోనే ఈ ఘటన జరగడంతో గ్రామంలో ప్రతీఒక్కరు కంటతడి పెడుతున్న పరిస్థితి. కాగా.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు, లంకపల్లి అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. ఈ పేలుడులో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఈనెల 7న కూంబింగ్ కోసం పోలీసులు వెళ్లగా నిన్న (గురువారం) తెల్లవారుజామున ఈ పేలుడు సంభవించింది. తెలంగాణకు చెందిన ముగ్గురు గ్రౌహౌండ్స్ పోలీసులు అక్కడికిక్కడే మృతి చెందారు.ం

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన సందీప్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన పవన్ కళ్యాణ్, కామారెడ్డి జిల్లా పాల్వంచకు చెందిన శ్రీధర్ ఐఈడీ పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. వెంటనే మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగుకు తరలించి.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ కాల్పుల్లో ఆర్ఎస్సై రణధీర్ గాయపడగా.. ఆయనను కూడా వెంటనే హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. మరణించిన కానిస్టేబుళ్ల మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం హనుమకొండ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించారు.

# రంగంలోకి ఐఎన్ఎస్ విక్రాంత్



**ముంబై, మే 9, ( వెలుతురు)**

భారత వైమానిక దళం తరువాత, ఇప్పుడు నావికాదళం కూడా రంగంలోకి వచ్చింది. అరేబియా సముద్రంలో మోహరించిన INS విక్రాంత్ కరాచీని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించడం ప్రారంభించింది. నావికాదళ దాడి కారణంగా, కరాచీ ఓడరేవుతో సహా నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కరాచీతోపాటు ఒర్మారా ఓడరేవులపై క్షిపణులు ప్రయోగించింది భారత్ నావికా దళం.రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, పాకిస్తాన్‌లోని కరాచీ, ఒర్మారా ఓడరేవులపై ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి అనేక క్షిపణులను ప్రయోగించారు. దీని కారణంగా రెండు ఓడరేవులలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడి కారణంగా, రెండు ఓడరేవు నగరాల చుట్టూ పొగ వ్యాపించింది. ప్రజలు భయాందోళనలతో తీర ప్రాంతాలను వదిలి బంకర్ల లోపలికి పరుగులు తీస్తున్నారు.పాకిస్తాన్ నావికాదళానికి కరాచీ, ఒర్మారాలో స్థావరాలు ఉన్నాయి. వారి ఉన్నతాధికారుల ప్రధాన కార్యాలయాలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు మోహరించిన చోటు ఇదే. ఈ రెండు నావికా స్థావరాలను నాశనం చేయడం ద్వారా, INS విక్రాంత్ పాకిస్తాన్ నావికాదళాన్ని చాలా వరకు కుంగదీయడంలో విజయం సాధించింది. ప్రస్తుతం భారత నావికాదళ ఆపరేషన్ కొనసాగుతోంది.అరేబియా సముద్రంలో ఐఎన్ఎస్ విక్రాంత్ మోహరింపు గురించి పాకిస్తాన్ ఇప్పటికే భయపడింది. ఈ విమాన వాహక నౌకను మోహరించడం అంటే 30 మిగ్ 29కె ఫైటర్ జెట్‌లను ఓవర్ హెడ్‌గా మోహరించడం. ఇది నీటిలో తేలియాడే భారతదేశపు భారీ వైమానిక స్థావరం. ఈ విమాన వాహక నౌకతో పాటు అనేక డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, ఇంధనం నింపే నౌకలు, జలాంతర్గాములు ఉన్నాయి. దీని కారణంగా ఈ యుద్ధనౌకను ఢీకొట్టడం దాదాపు అసాధ్యం.ఐఎన్ఎస్ విక్రాంత్ రంగంలోకి దిగితే అది మనుగడ సాగించడం కష్టమవుతుందని పాకిస్తాన్ భయపడింది. దీనికి కారణం పాకిస్తాన్ దగ్గర ఒక్క విమాన వాహక నౌక కూడా లేకపోవడమే. ఈ నౌక MiG-29K, Kamov-32, MH-60R, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్‌లతో సహా 30 రకాల విమానాలు, హెలికాప్టర్‌లను మోసుకెళ్లగలదు. దీనితో పాటు, ఇది తేలికపాటి యుద్ధ విమానాలను కూడా మోసుకెళ్లగలదు.

## బ్యాంకింగ్ నుంచి వ్యవసాయంలో...

**మహబూబ్ నగర్ , మే 9, ( వెలుతురు)**

నాగర్‌కర్నూలు జిల్లా చారుగొండ మండలం జూపల్లికి చెందిన రైతు రంగప్రసాద్‌కు 70 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రంగప్రసాద్ తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తులు విత్తాడు. అది ఏపుగా పెరిగింది. ఆ విత్తనాలు పక్కనే టొమాటో మొక్కలు కూడా నాటాడు. ఇలా టొమాటో, మొక్కజొన్న తోడూ నీడగా ఎదగసాగాయి. ప్రస్తుతం వేసవి కావడంతో పక్కనే ఏపుగా పెరిగిన మొక్కజొన్న మొక్కలు టొమాటో మొక్కలకు కొండంత అండగా నిలిచాయి. మాడుపగినే ఎండల నుంచి టొమాటో తోటను కాపాడుకోవటానికి రైతు రంగప్రసాద్ ఈ వినూత్న ఉపాయం ఇది. దూరం నుంచి చేసే ఎవరికైనా అది మొక్కజొన్న తోటలాగే కనిపిస్తుంది. కానీ దగ్గరికి వెళ్తే.. చేనంతా పచ్చగా టొమాటో పంట కనిపిస్తుంది.ఇలా వినూత్న పథంలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడితో మంచి లాభాలు గడిస్తున్న రంగప్రసాద్ గతంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్నతోద్యోగిగా పనిచేసేవారట. ఆయన నాలుగేళ్ల క్రితం ఉద్యోగం మనేసి సేంద్రియ వ్యవసాయం ప్రారంభించారు. తనకున్న 70 ఎకరాల పొలంలో ఐఫామ్స్‌ను స్థాపించారు. రకరకాల పండ్ల చెట్లు, కూరగాయలు, నాటుకోళ్లు, మేకలు ఇలా రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేనా.. గచ్చిబౌలిలో సొంతంగా స్టోర్ తెరచి తన పొలంలో పండిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు.ఎండల దాటికి పంటలన్నీ ఎండిపోతున్న తరుణంలో రంగప్రసాద్ మాత్రం టొమాటో, క్యాబేజీ, బ్రకోలి, లెట్యూస్ వంటి పంటలు సాగుచేస్తున్నారు. అయితే ఆయన పండించే అన్ని పంటల్లోనూ ఉత్తర × దక్షిణ వరుసలుగా మొక్కజొన్న విత్తులు నాటారు. ఇలా ప్రతి 30 రోజులకోసారి కొత్త కూరగాయల ప్లాట్‌లో మొక్కలు నాటుతూ ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయల మొక్కలను నాటేటప్పుడే మొక్కజొన్న విత్తులు కూడా వరుసల మధ్య విత్తుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే మధ్యలో 15 రోజులకోసారి కూడా మొక్కజొన్న విత్తుతామని, అందువల్లనే తన పంట ఎప్పుడు చూసినా రకరకాల ఎత్తుల్లో మొక్కజొన్న మొక్కలు పెరుగుతూ కనిపిస్తాయన్నారు. ఇవి ఏపుగా పెరిగి వాటికి పక్కన ఉన్న కూరగాయ మొక్కలకు నీడను, చల్లదనాన్ని అందిస్తుండటంతో ఎండను తట్టుకొనే శక్తి వస్తోందని అన్నారు. తక్కువ కాలంలో ఏపుగా పెరిగే మొక్కజొన్నతో 3 డిగ్రీల సెల్సియస్ మేరకు పొలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని.. ఫలితంగా కూరగాయల మొక్కలు సమృద్ధిగా పంటను అందిస్తాయని, ఇదే తన సృజనాత్మకత అని అంటున్నారు.

## నెలకు 4 కోట్ల అద్దె...

**హైదరాబాద్, మే 9, ( వెలుతురు)**

తాజాగా.. టాప్ ఐటీ సేవల సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ నగరంలో ఓ కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకుంది. నానక్‌రామ్‌గూడ రాజపుష్ప




పారడిగ్మ్‌లో ఏకంగా 10 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని టీసీఎస్ 15 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. అయితే ఆఫీస్ స్పేస్ నెలవారీ అద్దె తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఈ స్థలం కోసం టీసీఎస్ నెలకు రూ. 4.37 కోట్ల అద్దె చెల్లించనుంది. అంతేకాకుండా, ఆరు నెలల అద్దెకు సమానమైన రూ. 26.2 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా ముందే చెల్లించింది. మొత్తం ఏడాది కాలానికి 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. రెంటల్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రతి ఏడాది 12 శాతం చొప్పున అద్దె పెరుగుదల ఉంటుంది.ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన రాజపుష్ప గ్రూప్ అభివృద్ధి చేసిన రాజపుష్ప పారడిగ్మ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఈ కమర్షియల్ బిల్డింగ్ నిర్మించింది. 2022లో నిర్మాణం పూర్తయిన ఈ భవనంలో 19 అంతస్తులు ఉన్నాయి. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్ట్, గ్రీనరీ, జిమ్, ఏటీఎం వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఈ భవనం సమీపంలోనే విప్రో, ఐసీఐసీఐ, బ్రాడ్‌రిడ్జ్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి. దీంతో ఈ భవనాన్ని భారీ ఎత్తున అద్దె చెల్లించి టీసీఎస్ కంపెనీ లీజుకు తీసుకుంది. ప్రస్తుతం ఈ లీజు వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెలవారీ అద్దె అన్ని కోట్లా అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు.కాగా, హైదరాబాద్ నగరంలో ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు ఒకదానికొకటి పోటీ పడుతూ నగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచుతున్నాయి. నగరంలో ఐటీ రంగం విస్తరిస్తున్న కొద్దీ రియల్ ఎస్టేట్ రంగానికి కూడా డిమాండ్ పెరుగుతుంది. ఈ పరిణామాల కారణంగా నగరంలో ఊహించిన దానికంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది.

# స్లీపర్ సెల్స్‌పై డేగ కన్ను

**హైదరాబాద్, మే 9, ( వెలుతురు)**

ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయిపహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్‌లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్‌సెల్స్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్‌తో POKలోని ఐదు ఉగ్ర స్థావరాలతోపాటు పాకిస్తాన్‌లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్‌కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్‌తో హైదరాబాద్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. తెలంగాణలో భద్రత కట్టుదిట్టం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా.. ఎయిర్‌పోర్ట్‌లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ



పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్‌తో ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. విశాఖలోని తూర్పు నౌకాదళ కమాండ్ పరిధితో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న కీలకమైన రక్షణ రంగ సంస్థల దగ్గర భద్రత, తీరప్రాంత రక్షణపైనా చర్చించారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కునేలా అన్ని స్థాయిల్లోనూ అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వాల సన్నద్ధతపై కేంద్రం చేసిన సూచనలను పూర్తిగా అమలు చేయాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల్లో భద్రతపై ప్రధానంగా దృష్టి పెట్టాలని మెరైన్ పోలీసులను ఆదేశించారు. నౌకాదళం, కోస్ట్‌గార్డు ఇతర రక్షణ దళాలతో సమాచారం పంచుకోవాలన్నారు. తిరుమల లాంటి ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.మొత్తంగా.. భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులోనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్‌పై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది.

# అడ్డగోలు అబార్షన్లు

**నల్గొండ, మే 9, ( వెలుతురు)**

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్లు, అనుమతి లేని రక్త పరీక్షా కేంద్రాలు.. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. విచ్చలవిడి వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పరిధి దాటి వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీలు పేదల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చీరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఈ పరీక్షలు నిర్వహించినట్టు తేలితే కఠినశిక్షలు అనుభవించక తప్పదు. అందుకే వైద్యు లు ఈ పరీక్షలు చేయడానికి నిరాకరిస్తుంటారు. పుట్టబోయే బిడ్డ ఆడా..మగా అన్నది తెలుసుకోవడానికి ప్రయత్నించడం కూడా నేరం. ఈ విషయంలో డాక్టర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా పుట్టబోయే బిడ్డ%ఁ%ఆడా మగా అన్నది వెల్లడించరు.కానీ కొందరు అక్రమార్కులైన డాక్టర్లు మాత్రం దీన్నో ఆదాయవనరుగా చూస్తున్నారు. పుట్టబోయేది అమ్మాయి అని తేలితే కమిషన్లకు కక్కుర్తి పడి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మంది వైద్యరంగంలో మాఫియాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు కన్నీళ్లు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రం లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాఫ్‌గా మారింది. ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధి చెందాయి. ఇటీవల తిరుమలగిరి సాగర్ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీలు మీడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు.అబార్షన్ చేయటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25వేలు వసూలు..లింగ నిర్ధారణ పరీక్షలు చేసి..అబార్షన్ సాగర్ నియోజకవర్గ హాలియా పట్టణ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్ఎంపీలు వైద్యులుగా కన్నా కమిషన్ ఏజెంట్లుగానే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇక్కడ జరిగే మరో దారుణం.. కొన్నిసార్లు స్కానింగ్లో అమ్మాయన్న విష యం స్పష్టంగా తేలకపోయినా, అబార్షన్ డబ్బుల కోసం గర్భస్థ శిశువు అమ్మాయే అని చెబుతున్నారు కొందరు వైద్యులు.అబార్షన్ పూర్తయ్యాక అసలు విషయం తెలిసినా తల్లిదండ్రులు ఏం చేయలేక తేలుకు ట్టిన దొంగల్లా ఉండిపోతున్నారు. ఆడపిల్లా? మగపిల్లాడా అని చెప్పటానికి కోడ్ లాంగ్వేజ్..అసలు లింగనిర్ధారణ చేయడం, ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా.. ఆర్ఎంపీల మధ్య వర్తిత్వం లేకుండా వచ్చే గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు జరిపినప్పటికీ పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అన్నది చెప్పరు.ఆర్ఎంపీ ద్వారా వస్తే మాత్రం%ఁ%పుట్టబోయేది ఎవరో తెలుసుకోవడం చిటికెలో పని. అయితే ఇది చట్టరీత్యా నేరం కాబట్టి, ఎవరూ నేరుగా మాట్లాడుకోరు. ఎలాంటి వైద్య పరమైన రసీదులూ ఉండవు. పుట్టబోయేది ఎవరో తెలుసుకునేందుకు డాక్టర్లకు, రోగులకు మధ్య ఓ కోడ్ లాంగ్వేజ్ ఉంటుంది. చిటికెనవేలు చూపిస్తే అబ్బాయని, రెండు వేళ్లు చూపిస్తే పాప అన్నది అక్కడికి వచ్చిన అందరికీ అర్ధమవుతుంది.ఆర్ఎంపీలు అనేకమంది



ప్రయివేట్ నర్సింగ్ హోమ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఆడపిల్లంటే చిన్నచూపు, ప్రజల్లో అవగాహనారాహిత్యం వంటివి ఆర్ఎంపీలకు, అక్రమంగా డబ్బులు సంపాదిం చాలనుకునే డాక్టర్లకు వరంగా మారుతున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై అరకొర నిఘా వేస్తున్నారునిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రి లపై నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. 'దొరికితేనే దొంగ.. లేకపోతే దొర..' అన్న చందాన ఆసుపత్రి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ మార్గం పట్టిన వైద్యులు, సిబ్బంది భ్రూణ హత్యలు చేసి శిశువులను చిదిమేస్తుంటే, ఆ అమానుషాన్ని ఆపాల్సిన వైద్యారోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ కాసుల దందాలో భాగం అవుతున్న ఆర్ఎంపీలకు చెక్ పెడితే అక్రమ అబార్షన్ అపడమే కాదు నకిలీ వైద్యుల అగడాలను అరికట్టవచ్చంటున్నారు. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సిని మాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్ల వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్‌కు అనుబంధంగా మెడిక ల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.గ్రామాల లో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉన్నారు. దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్యు లు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది నల్లగొండ జిల్లా లో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు... ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరు ఊళ్లలో అందుబా టులో ఉండే ఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించుకుంటున్నారు. ఇదే అదునుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.పట్టణాల్లో ఉండే ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో.. వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండ ని రోగులను పంపిస్తున్నారు. ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు, స్కానింగ్లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి. అందులో కొంతమొత్తం వీరికి కమీషన్గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పూవులు, ఆరుకాయలుగా సాగుతోంది.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్వోలను నియమించుకుని, ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటున్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. వీటినే 'రెఫరల్' అంటారు.వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపుతున్నాయి. ఈ డబ్బుకు అలవాటు పడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణా ల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.



## అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

### శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు

తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో



భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా.


వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.



## సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

### థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.







## సరదా.. సరదాగా సాగిన

### ట్రయాంగిల్ లవ్ యూవీ.. సింగిల్

శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ –ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి.

దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి.ం

ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే –ట్రైయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పేలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు-ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది. ముందుగా చెప్పినట్లు- చెప్పుకోవడానికి పెద్ద కథ లేకపోయినా.. సినిమా చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉంటాం. ఎలాంటి అంచనాలు లేకుండా.. కొత్తదనం ఆశించకుండా సినిమాకు వెళితే మాత్రం కచ్చితంగా నచ్చుతుంది.

## మావారికి నేను హీరోయిన్ అని తెలీదు

### అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్



కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రఫోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది.ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది అమలాపాల్.



## లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే –టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.

## యుద్ధం వేళ..పాక్ అసత్యప్రచారాలు

- ఫ్యాక్ట్ చెక్‌తో తిప్పికొడుతున్న భారత్




**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
భారత్, పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్ మీడియా, సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలకు తెరలేపాయి. పెద్ద ఎత్తున అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖులు సైతం తప్పుడు వీడియోలను, ఫొటోలను పోస్టు చేస్తున్నారు. భారత ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు ప్రచారాలపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఉక్కుపాదం మోపుతోంది. నిజా నిజాలను బయటపెడుతోంది. మహ్మద్ అలీ రెజా రజు అనే వ్యక్తి తన ట్విటర్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశాడు. ' బ్రేకింగ్ .. ఇండియాలోని జమ్మూ ఎయిర్ బేస్‌లో చాలా చోట్ల ప్రభావం పడ్డట్టు- తేలింది' అని రాసుకొచ్చాడు. దానిపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చేసింది. ఆ వీడియో 2021, కాబూల్ ఎయిర్‌పోర్టుకు సంబంధించినదని తెలిపింది.

## ఢిల్లీ ఎపి భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**అమరావతి,మే9( వెలుతురు):**
భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశారు. పాకిస్తాన్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయడం జరిగిందని సీఎం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్, లడక్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉన్న లేదా రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రులు సమాచారం, సహాయం కొరకు నిరంతరం పనిచేసే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చునని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ వివరాలు ..011-23387089, 9871999430, 9871999053 అదనపు సమాచారం లేదా సహాయం కొరకు ...ఎం.వి.ఎస్. రామారావు, డిప్యూటీ- కమిషనర్ - 98719 90081, వి. సురేష్ బాబు.. లైజన్ ఆఫీసర్ - 9818395787లను సంప్రదించవచ్చని సూచించారు.

## దేశరాజధాని ఢిల్లీలో అప్రమత్తం

- మాక్ డ్రిల్,సైరన్ల నిర్వహణకు ఏర్పాట్లు



**న్యూఢిల్లీ,మే9( వెలుతురు):**
భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఏదైనా అత్యవసర పరిస్థితులను తలెత్తితే వాటిని ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాల్లో రాత్రి కరెంటు కట్, స్కూళ్ల మూత, ఉద్యోగులకు సెలవులు రద్దు వంటి చర్యలు తీసుకుం టున్నారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం, కంట్రోల్ రూమ్‌లు, అనేక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్ల ఏర్పాటు-, మాక్ డ్రిల్స్ నిర్వహించడంలో దేశ రాజధాని నిమగ్నమైంది. రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు- కీలక స్థావరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీగా ఉండే మార్కెట్లు-, రైల్వే స్టేషన్లు, మాల్స్, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘాను పెంచారు. ఎటు-వంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు వీలుగా 11 జిల్లాలను సంసిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు- నగర వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు వీలుగా సైరన్లను ఏర్పాటు చేసే పనిలో పడ్డారు. సైరన్లను అమర్చుతున్నాం. ఎత్తైన భవనాలపై ఏర్పాటు- చేసి, వీటి పనితీరును పరిశీలిస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని ప్రదేశాల్లో ఏర్పాటు- చేయనున్నాం. 11 జిల్లాల పరిధిలో ఇప్పటివరకు 10 సైరన్లు ఏర్పాటు- చేశాం. కొన్ని సైరన్ శబ్దాలు రెండు కి.మీలు, కొన్ని నాలుగు, మరికొన్ని 16 కి.మీ పరిధి వరకు వినిపిస్తాయని ఢిల్లీ రెవెన్యూ అధికారులు వెల్లడించారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని, ఇవి శబ్దం చేసినప్పుడు ఎలా స్పందించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

## తిరుమలలో మరోమారు కలకలం

- ఆలయం మీదుగా విమానాల రాకపై ఆందోళన

**తిరుమల,మే9( వెలుతురు):**
భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే తిరుమలలో మరోసారి కలకలం రేగింది.. శుక్రవారం ఉదయం నుంచి శ్రీవారి ఆలయం మీదుగా ఐదు విమానాలు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది.. ప్రతి నిత్యం తిరుమల కొండ పై ఆలయానికి సమీపంలో తరుచూ విమానాలు వెళ్తుండడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .. ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎటువంటి రాకపోకలు సాగకూడదు.. దీనిపై టీటీడీ ఆగమ పండితులు ప్రతీసారి చెబుతా వస్తున్నారు.. కానీ, తిరుమల కొండ గగనతలంలో తరుచూ విమానాలు వెళ్తున్నాయి.. తిరుమలను నో ఫ్లైజోన్ గా ప్రకటించాలన్న తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తిని విమానయాన శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.. గతంలోనూ శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు ఎగడరంపై భక్తులు ఆందోళన వ్యక్తంచూస్తూనే ఉన్నారు.. కానీ, తరచూ.. ఇది రిపీట్ అవుతూనే ఉంది.. మరోవైపు.. శ్రీవారి ఆలయంపై డ్రోన్లు ఎగరడం, వాటిని టీటీడీ విజిలెన్ స్వాధీనం చేసుకోవడం.. కొన్నిసార్లు కేసులు నమోదైన విషయం విదితమే.. అయితే, ఈ రోజు ఉదయం నుంచి ఏకంగా ఐదు విమానాలు శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాల మీదుగా వెళ్లడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు భక్తులు..

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం




### భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

### భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం


### హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

**హైదరాబాద్, మే9( వెలుతురు):**
మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్-2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు- పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

# 13 న చార్మినార్ లో హెరిటేజ్ వాక్

**హైదరాబాద్, మే 9, ( వెలుతురు)**
తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా హైదర్బాబాద్ బ్రాండ్ వ్యాల్యూ ఓ రేంజ్ లో పెరుగనుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి ఆశలు పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రపందేశాల దృష్టి భాగ్యనగరంవైపు మళ్లించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకెళుతోంది. తాజాగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ రోడ్లపై మిస్ వరల్డ్ ప్రతినిధి బృందం హెరిటేజ్ వాక్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్ , లాడ్ బజార్ లతోపాటు ఇక్కడ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను లైవ్ లో చూసేందుకు ఈవెంట్ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేసింది.చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.నిజాం పాలనలో వెలసిన లాడ్ బజార్ కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడ అదనపు ఆకర్షణగా చెప్పవచ్చు. ప్రతీ ఏటా పెళ్లిళ్ల సీజన్ లో ఈ లాడ్ బజార్ లో ఇసుకవేస్తే రాలనంతగా జనం పోటెత్తుతారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి. ఈ బజార్ కు హస్తకళా హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి





సాంప్రదాయిక హస్త, శిల్పకళ వస్తువులు ఇక్కడ లభిస్తాయి. లాడ్ బజార్ వీధుల్లో అత్తర్ సువాసనలు ఓ అద్భుతం, ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా నిలిచింది. ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక ఆనవాళ్లు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్దులను ముగ్ధులను చేస్తాయి.1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో-ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్" గా ఉంది. మినార్లపై నుండి చూస్తే ఓల్డ్ సిటీ వీధులు, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి.ఇది నిజాం కాలం నుండి నేటి వరకు హైదరాబాద్ కు తిరుగులేని ఐకాన్ గా నిలిచింది. చార్మినార్ వీధుల్లో 120 దేశ్లాలకు పైగా మిస్ వరల్డ్ ప్రతినిధులు హెరిటేజ్ వాక్ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సాధారణ రోజుల్లో సైతం సమస్యాత్మక ప్రాంతం కావడం, అందులోనూ ప్రస్తుతం ఇండియా,పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న నేధపథ్యంలో ఓల్డ్ సిటీ హెరిటేజ్ వాక్ పై తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది.ఇప్పటికే హైదరాబాద్ కు ఉగ్రవాదుల నుండి దాడుల ముప్పు పొంచి ఉండటంతో , త్రేడా వస్తే ప్రపంచ దేశాల ముందు హైదరాబాద్ తోపాటు దేశ ఖ్యాతి దెబ్బతినే అవకాశం ఉండటంతో ప్రభుత్వం హెరిటేజ్ వాక్ ను సీరియస్ గా తీసుకుంది. మిస్ వరల్డ్ ప్రతినిధులు వాక్ చేసే ప్రాంతాన్ని ఇప్పటి నుండి పోలీసులు క్షున్నంగా పరిశీలిస్తున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘాపెట్టారు. హెరిటేజ్ వాక్ కు 24 గంటల ముందునుండే భద్రతా బలగాలు హెరటేజ్ వాక్ జరిగే ప్రాంతాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకోనున్నాయి. మొత్తంగా ఓల్డ్ సిటీలో 120దేశాల ప్రతినిధులు వాక్ ఉత్కంఠగా మారింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com